## విలేకరులు కావలెను

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TEL TEL 12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల,సిద్దిపేట బుధవారం 9 జులై 2025 పేజీలు : 8 వెల : 2.00


## జేపీ నడ్డాతో ముగిసిన భేటీ
## సీఎం రేవంత్ చేసిన విజ్ఞప్తులు ఇవే




తెలంగాణ రాష్ట్ర అవసరాలకు కేటాయించిన యూరియా ను సకాలంలో సరఫరా చేయాలని కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి జేపీ నడ్డాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.కేంద్ర మంత్రిని ఢిల్లీలోని ఆయన అధికారిక నివాసంలో రేవంత్ రెడ్డి మంగళవారం కలిశారు. వానా కాలం సీజన్‌కు సంబంధించి ఏప్రిల్-జూన్ నెలల మధ్య 5 లక్షల మెట్రిక్ టన్నులకు గానూ కేవలం 3.07 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేశారని కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. రాష్ట్రంలో ప్రాజెక్టులకు నీరు రావడం.. సాగు పనులు జోరుగా సాగుతున్నందున యూరియా సరఫరాలో ఆటంకాలు తలెత్తకుండా చూడాలని కోరారు. జులై నెలకు సంబంధించి 63 వేల మెట్రిక్ టన్నులు దేశీయంగా ఉత్పత్తి అయిన యూరియా, 97 వేల మెట్రిక్ టన్నుల విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న యూరియా రాష్ట్రానికి సరఫరా చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు కేవలం 29 వేల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే చేశారని కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. దేశీయంగా ఉత్పత్తి అవుతున్న యూరియా కోటాను తెలంగాణకు పెంచాలని సీఎం కోరారు. యూరియా సరఫరాకు సంబంధించి రైల్వే శాఖ తగిన రేక్‌లు కేటాయించడం లేదని... వాటి సంఖ్య పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ క్రీడా సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి, ఎంపీలు డాక్టర్ మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, కేంద్ర పథకాల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు.

## తగ్గేదేలేదంటున్న హైడ్రా...
## అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం




హైడ్రాకు పార్క్ స్థలం కబ్జా చేశారంటూ నలందానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు మేరకు నలందానగర్‌కు హైడ్రా అధికారులు చేరుకున్నారు. ఈ క్రమంలో హైడ్రా అధికారులతో స్థానికులు వాగ్వాదానికి దిగారు. జేసీబీ వాహనాలకు అడ్డంగా మహిళలు పడుకున్నారు. తమ పట్టా భూముల్లో తాము నిర్మాణం చేసుకున్నామని పట్టాదారులు వాదించారు. హైదర్‌గూడ విలేజ్ సర్వే నంబర్‌లోని 16లో 1000 గజాల పార్క్ స్థలం కబ్జా చేసి ప్రహరీ నిర్మించారని హైడ్రా అధికారులు చెబుతున్నారు. భారీగా పోలీసు బందోబస్తు నడుమ ప్రహరీని కూల్చివేశారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కూల్చివేతలు చేపట్టడం సరికాదని పట్టాదారులు ఆవేదన వ్యక్తం చేశారు.అయితే.. రాజేంద్రనగర్‌లో హైడ్రా అధికారులు కూల్చివేతలు చేపట్టారు. కూల్చివేయడానికి వచ్చిన అధికారులతో వాగ్వాదానికి స్థానికులు దిగారు. దీంతో ఆ ప్రాంతంలో హై టెన్షన్ వాతావరణం నెలకొంది. పార్క్ స్థలం కబ్జా చేయడంతోనే కూల్చివేతలు చేపట్టామని అధికారులు చెబుతున్నారు. దీంతో హైడ్రా సిబ్బందికి, స్థానికులకు మధ్య ఘర్షణ నెలకొంది. భారీ పోలీస్ బందోబస్తు నడుమ అధికారులు కూల్చివేతలు చేపట్టారు. హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసిన తర్వాత అధికారులు మరింత దూకుడుగా వెళ్తున్నారు. ఎక్కడైనా అక్రమ నిర్మాణాలు ఉన్నాయని అధికారులకు ఫిర్యాదులు వస్తే వెంటనే రంగంలోకి దిగి చర్యలు చేపడుతున్నారు.

## వరుస బాంబు బెదిరింపులతో
## హడలెత్తిన హైదరాబాద్ నగరం




హైదరాబాద్‌లో ఒక్కసారిగా అలజడి రేగింది. వరుస బాంబు బెదిరింపులు నగరాన్ని హడలెత్తించాయి. రాజ్ భవన్, సిటీ సివిల్ కోర్టు, జడ్జి చాంబర్స్, జింఖానా క్లబ్, జడ్జి క్వార్టర్స్‌లో బాంబులు పెట్టినట్లు గుర్తు తెలియని వ్యక్తులు మెయిల్ చేశారు.మొదట సిటీ సివిల్ కోర్టులో బాంబు పెట్టినట్లు గుర్తు తెలియని దుండగుడు ఫోన్ చేసి బెదిరించాడు. దీంతో అప్రమత్తమైన పోలీసులు కోర్టు సిబ్బందిని బయటకు పంపి.. బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేపట్టారు. ఆ తర్వాత రాజ్‌భవన్‌లోనూ బాంబు పెట్టినట్లు మెయిల్ రావడంతో పోలీసులు తనిఖీలు చేస్తున్నారు.ఇప్పుడే అందిన వార్త ఇది! మేము ఈ వార్తను అప్డేట్ చేస్తున్నాము. మీకు తొలుత ఈ వార్తను అందించే ప్రయత్నం చేస్తాం. ఎప్పటికప్పుడు అప్డేట్స్ కోసం ఈ పేజీని రిఫ్రెష్ చేయండి. ఈ వార్తకు సంబంధించిన మిగతా కథనాల కోసం ఇక్కడ క్లిక్ చేయండి.

## రెడ్ హ్యాండెడ్‌గా ఏసీబీకి చిక్కిన మాదాపూర్
## డిప్యూటీ స్టేట్ టాక్స్ ఆఫీసర్ సుధా




రాష్ట్రంలో యాంటి కరప్షన్ బ్యూరో (ఏసీబీ) దూకుడు పెంచింది. వేలకు వేలు జీతాలు వస్తోన్న అడ్డదారుల్లో లంచాలు తీసుకుంటున్న అవినీతి అధికారుల భరతం పడుతున్నారు. ఈ క్రమంలోనే ఏసీబీ అధికారులకు మరో అవినీతి అధికారిణి చిక్కారు. పని మీద వచ్చిన ఓ వ్యక్తి నుంచి లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్?గా పట్టుకున్నారు ఏసీబీ అధికారులు.వివరాల ప్రకారం.. మాదాపూర్ సర్కిల్ డిప్యూటీ స్టేట్ టాక్స్ ఆఫీసర్?గా పని చేస్తోన్న సుధా ఓ కంపెనీకు సంబంధించిన జీఎస్టీ రిజిస్ట్రేషన్ ప్రాసెస్ చేయడానికి వచ్చిన వ్యక్తిని రూ. 8 వేలు లంచం డిమాండ్ చేసింది. దీంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. ఈ మేరకు రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు 2025, జూలై 8న హైదరాబాద్ నాంపల్లిలోని గగన్ విహార్?లో సదరు వ్యక్తి నుంచి లంచం తీసుకుంటుండగా రైడ్స్ చేసి టాక్స్ ఆఫీసర్? సుధాను రెడ్ హ్యాండెడ్?గా పట్టుకున్నారు. అనంతరం గగన్ విహార్?లో తనిఖీలు చేశారు. నిందితురాలు సుధాఃపై కేసు నమోదు చేసి రిమాండ్?కు తరలించారు ఏసీబీ అధికారులు. ఇటీవల ఏసీబీకి చిక్కుతున్న వారిలో ఎక్కువగా మహిళా ఆఫీసర్లు ఉండటం గమనార్హం.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

epaper

చదవడానికా QR కోడ్‌ను స్కాన్ చేయండి

http://manavaartha.net

MANA VAARTHA


## బి.ఎల్.ఓ.లు క్షేత్రస్థాయిలో
## ప్రతి ఇల్లు సందర్శించాలి



కరీంనగర్ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి బూత్ స్థాయి అధికారులతో సమావేశం సందర్భంగా కొత్త ఓటర్ల నమోదు సందర్భంలో క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటినీ సందర్శించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి అన్నారు. చొప్పదండి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన బూత్ లెవెల్ ఆఫీసర్ల శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొత్తగా ఓటర్లను నమోదు చేసినప్పుడు, లేని ఓటర్లను జాబితా తొలగించినప్పుడు అత్యంత జాగ్రత్తతో వ్యవహరించాలని సూచించారు. ఫారం 6, 7, 8 పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అర్హత ఉన్న ఏ ఒక్క ఓటరూ ఓటు హక్కు లేకుండా ఉండరాదని సూచించారు. క్షేత్రస్థాయిలో సందర్శిస్తూ పూర్తి ఆధారాలతో ఎప్పటికప్పుడు ఓటర్ల నమోదు, తొలగింపు చేపట్టాలని తెలిపారు. తప్పులు లేని ఓటర్ల జాబితా తయారు చేయడంలో బిఎల్‌ఓల పాత్ర ఎంతో ముఖ్యమైనదని అన్నారు. కొత్తగా వచ్చిన నిబంధనలు, మార్పులు, సడలింపులపై ఎప్పటికప్పుడు అవగాహనతో ఉండాలని, ఏవైనా అనుమానాలు ఉంటే ఉన్నతాధికారులతో నివృత్తి చేసుకోవాలని సూచించారు. బూత్ లెవెల్ ఆఫీసర్లలో ఎవరైనా ఇంటర్ పూర్తి చేయని వారు ఉంటే ఓపెన్ స్కూల్లో తప్పకుండా చేరాలని అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, ఎంపీడీవో ఆర్. వేణుగోపాలరావు, డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్,ఎం.పి.ఓ రాజగోపాల్ రెడ్డి, ఎలక్షన్ డి.టి మనోజ్ పాల్గొన్నారు.

## స్టేషన్ బేతంపూడి గ్రామపంచాయతీ ఇందిరమ్మ గ్రామ కమిటీ సభ్యులు అవినీతి పై చర్య తీసుకోవాలని



**–కొత్తగూడెం డివిజన్ మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 8( మన వార్త ప్రతినిధి)**

సుజాతనగర్ ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా చేసిన ఇందిరమ్మ లబ్ధిదారులు వారికి సంఘీభావం ప్రకటించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కొత్తగూడెం డివిజన్ ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ బత్తుల వీరయ్య మాట్లాడుతూ స్టేషన్ బేతంపుల్లో నిజమైన లబ్ధిదారులు కాకుండా కొంతమంది స్వార్థపరులు అర్హులు కాకపోయినా వారి కుటుంబ సభ్యులకు వారికి డబ్బులు ఇచ్చినటువంటి వారికి అర్హులు కానీ ఎప్పటికీ వ్యవసాయ భూమి ఉండి రైతు బంధు వస్తున్నప్పటికీ ట్రాక్టర్లు ఇల్లు ఉన్న వారికే ఇవ్వటం జరిగింది తక్షణమే కలెక్టర్ స్పందించి సుజాతనగర్ మండలంలో అవినీతి పాల్పడ్డ వారిపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు లబ్ధిదారులు రైతు సమన్వయ మండల అధ్యక్షులు పెద్దమల నరేంద్ర ప్రసాద్ మాజీ సర్పంచ్ బానోతు లక్ష్మణ్ బూరుగుస్తారయ్య గరిక వెంకటనారాయణ మామిడాల సాంబశివరావు దొడ్డి రమేష్ లౌడియా ప్రసాద్ గాజుల కృష్ణ చల్ది రవి బాలాజీ నాయక్ మాసిన శ్రీకాంత్ శేషాద్రి కిషోర్ ఓర్సు ఉపేందర్ చల్ల నాగేశ్వరరావు ఉప్పనపల్లి ప్రసాద్ చిట్లూరి సుధీర్ కుమార్ కత్తి బాలకృష్ణ ఇర్ఫాన్ మాన్సింగ్ ఉన్న వెంకన్న స్టేషన్ బేతంపూడి లబ్ధిదారులు బోడ సంతోష్ సహిద్ కమల్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## తఖియా హాజరత్ సయ్యద్ బూర్హాన్ అలీ షాహ్ ఆవరణలో మొహరం



**జహీరాబాద్, జులై 8 (మన వార్త):** జహీరాబాద్ పురపాలక సంఘం పరిధిలోని తఖియా ఆవరణలో మొహరం ఉత్సవాలు ఘనంగా కొనసాగాయి. జహీరాబాద్ పట్టణంలో గడి నుండి హజ్రత్ హుస్సేని భాష, హజ్రత్ జుల్ఫేఖర్ అలీ పీర్లను ఊరేగిస్తూ హజ్రత్ సయ్యద్ బుర్హాన్ అలీషా మరియు చాంద్ పీర్లు ఆవరణలో ముగించడం జరిగింది. అనంతరం హజరత్ సయ్యద్ బూర్హాన్ అలీషా దర్గా ఆవరణలో పెద్ద ఎత్తున జాతర కొనసాగి, కులమతాలకు అతీతంగా భక్తులందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి దర్గాను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాంప్రదాయాల ప్రకారంగా కొనసాగిస్తున్న దర్గా, ముతవల్లి వో సజ్జధ నషీన్ సయ్యద్ ఇక్బాల్ షా బ్రదర్ ముతవల్లి సయ్యద్ జమీర్ షా ఆధ్వర్యంలో జాతర కొనసాగింది. భక్తులు పెద్దఎత్తున పాల్గొని పీర్లకు మొక్కులను చెల్లిస్తారు. కార్యక్రమంలో సయ్యద్ ఇంతియాజ్ షాహ్, సయ్యద్ సాదిక్ అలీషా, సయ్యద్ ఫర్దిన్ షా సయ్యద్ ఫహద్ షా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు క్షేత్రస్థాయిలో సీజన్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలి



**హనుమకొండ జులై 08( మనవార్త ప్రతినిధి ):** వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది క్షేత్రస్థాయిలో ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కలిగించడంతోపాటు డ్రై డే ప్రాముఖ్యతను వివరించాలి.జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ అప్పయ్య హనుమకొండ పట్టణలల్లో మంగళవారం ఆయన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పెద్దమ్మగడ్డ లో జరుగుతున్నటువంటి ఫీవర్ సర్వే, డ్రై డే ఆక్టివిటీ ను ఆకస్మికంగా సందర్శించి ప్రజలకు దోమల వల్ల వచ్చే వ్యాధులు,నీటి వలన వచ్చే వ్యాధుల గురించి సిబ్బంది చేసినటువంటి అవగాహన కార్యక్రమాన్ని పరిశీలించడం జరిగినది. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ దోమల వృద్ధి చెందకుండా తీసుకునేటువంటి జాగ్రత్తల గురించి ప్రజలకు అవగాహన కలిగించాలని తమ పరిధిలోని పాఠశాలల్లో వైద్య శిబిరాలు నిర్వహించినప్పుడు విద్యార్థులకు వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు చేతుల శుభ్రత పరిసరాల పరిశుభ్రత పై కూడా అవగాహన కలిగించాలన్నారు.వర్షాకాలంలో వేడి వేడి ఆహార పదార్థాలు భుజించాలని,జ్వరం వచ్చినట్లయితే సమీపంలో ఉన్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి జ్వర పరీక్షలు చేయించుకోవాలని కోరినారు. అనంతరం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రోగులకు అందించే సేవలు వివరాలు,ఎన్ సి డి డ్రగ్స్ పంపిణీ, ల్యాబ్ ఫార్మసీలను తనిఖీ చేయడం జరిగినది. ఆరోగ్య కేంద్రం పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని ఆరోగ్య కేంద్రాల్లో పరిశుభ్రతకు సంబంధించిన కార్యక్రమం నిర్వహించడంతోపాటు అవసరం లేని వస్తువులను గుర్తించి తీసివేయాలన్నారు.వీరి వెంట వైద్యాధికారి డాక్టర్ సంజయ్ ప్రాథమిక ఆరోగ్య సేంద్ర సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాలకు అనుగుణంగా జిల్లా మాస్ మీడియా అధికారి వి అశోక్ రెడ్డి శాయంపేట పట్టణ ఆరోగ్య కేంద్ర పరిధిలోని సుజిత్ నగర్,ఇందిరానగర్ లో నిర్వహిస్తున్న డ్రై డే కార్యక్రమాలను పరిశీలిస్తూ పాల్గొంటూ ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల స్థానిక సిబ్బందితోపాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

## జూలై 9 దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపు మల్కాజ్గిరి ఇంటిపనివార్ల సంఘం




**మల్కాజ్గిరి జూలై 8 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని** : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు, కార్మికుల హక్కులను పరిరక్షించేందుకు 2025 జూలై 9 న నిర్వహించనున్న దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని మల్కాజ్గిరి ఇంటిపనివార్ల సంఘం పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా సంఘం నాయకులు సమ్మెకు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. అని ఆమె విమర్శించారు. అలాగే ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ లకు అమ్మే విధానాన్ని వ్యతిరేకిస్తూ, దశాబ్దాల పోరాటంతో సంపాదించిన కార్మిక హక్కులను కాపాడేందుకు అందరూ ఐక్యంగా నిలబడాలని పిలుపునిచ్చారు. జూలై 9 సమ్మెను జయప్రదం చేయడం ద్వారా కార్మిక వర్గం తమ శక్తిని ప్రదర్శించాలని పి. మంగ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటిపనివార్ల సంఘానికి చెందిన నాయకురాళ్లు లలిత, పద్మ, దీప, సత్యవతి, వైష్ణవి, రమాదేవి, సునీత, రాణి, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జూలూరుపాడు పి హెచ్ సి లో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలి




**–జూలూరుపాడు పీహెచ్ సి నీ, సిఎస్సి గా అప్గ్రేడ్ చేయాలి..**

**–ఏ ఐ వై ఎఫ్ మండల సమితి ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు ధర్నా...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 8 (వార్త ప్రతినిధి )**

జూలూరుపాడు: జూలై 8 , జూలూరుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఏ ఐ వై ఎఫ్ జూలూరుపాడు మండల సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు అనంతరం ఏ ఐ వై ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే చాంద్ పాషా మాట్లాడుతూ, ఏజెన్సీ మండలమైన జూలూరుపాడు లో అర, కొర వసతులతో రోగులు ఇబ్బందులు పడుతున్నారని, 24 గ్రామ పంచాయతీల్లో తక్షణమే హెల్త్ క్యాంపులు నిర్వహించాలని, మండలంలో కిడ్నీ వ్యాధిన పడి అనేక రోగులు ఇబ్బందులు పడుతున్నారని జూలూరుపాడు లో డయాలసిస్ కేంద్రాన్నిఏర్పాటు చేయాలని, కోరారు జూలూరుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అప్గ్రేడ్ చేసి సిఎస్సి గా కొనసాగించాలని అనేక సందర్భాల్లో స్థానిక శాసనసభ్యులకు విన్నవించడం జరిగింది, ఈ జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ సమస్యను పరిష్కరించడంలో అలసత్వం వహిస్తున్నారని, పేద మధ్యతరగతి కుటుంబాల ప్రజలకు మెరుగైన వసతులు కల్పించాలని, ఖాళీగా ఉన్న పోస్టులను మంజూరు చేయాలని, కోరారు ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ జిల్లా కౌన్సిల్ సభ్యులు పసుపులేటి పవన్, చాపల మడుగు హర్షవర్ధన్ ఏ ఐ వై ఎఫ్ మండల నాయకులు వంశీ, రాజేష్ గణేష్ సురేష్ వేణు రమేష్ నాగరాజు సంతోష్ కిరణ్ సాయి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## షాపూర్ నగర్ లో ఘనంగా దివంగత ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు



**కుత్బుల్లాపూర్, జులై 8,(మన వార్త ప్రతినిధి రాజు)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ డా.వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి షాపూర్ నగర్ చౌరస్తా వరకు కాలినడకన బయలుదేరి, దివంగత ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి సుపరిపాలన,అభివృద్ధి, రజనీతిగ్నమైన ఆలోచనలు ఎప్పటికి మర్చిపోలేనివాన్నారు.వై ఎస్ ఆర్ వ్యవసాయానికి ఉచిత విద్యుత్, పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, మహిళ సంఘాల అభివృద్ధికి పావలా వడ్డీకే రుణాలు అందించారాని గుర్తుశారు.ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో ఆరోగ్య శ్రీ, 108,104 అలాగే విద్యార్థుల భవిషత్తు దృష్ట్యా ఫిజు రియంబర్స్మెంట్ ఇలా అనేక పథకాలు ప్రవేశపెట్టి రాష్ట్ర అభివృద్ధికి చాలా కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ సంఘాల నాయకురాలు, యువజన సంఘాల నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరా మహిళా శక్తి సంబరాలు



**నార్సింగి జులై 8 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

నార్సింగి మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి సంబరాల కార్యక్రమం మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు నవనీత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహిళా శక్తి సంబరాల ప్రత్యేక అధికారి డిపిఎం వెంకటేశ్వర్లు హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాల అభివృద్ధి కోసం ఆర్టీసీ బస్సులు నిర్వహణ పెట్రోల్ పంపులు కొనసాగింపు ఇందిరా మహిళ క్యాంటీన్ నిర్వహణ తదితర కార్యక్రమాల ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు, నేటి నుండి 18వ తేదీ వరకు నిర్వహించే మహిళా శక్తి సంబరాల కార్యక్రమంలో ప్రతి ఒక్కరు ఇది హాజరై మహిళల ఆర్థిక పూర్వ అభివృద్ధికి నిర్వహించే విషయాలను తెలుసుకోవాలని ఆయన అన్నారు శిల్పారామం వద్ద నైట్ బజార్ ద్వారా 106 దుకాణ సముదాయాలలో మహిళా సంఘాల ద్వారా తయారుచేసిన వస్తువులను విక్రయించుకునేందుకు ఎలాంటి అద్దె లేకుండా ఇవ్వడం జరిగిందని, మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు పాఠశాలల ఏకరూప దుస్తులు కుట్టడంతో పాటు నాటు కోళ్ల పెంపకం, గోర్లు, మేకల పెంపకం వంటి ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగెందుకు రుణాలు ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు, నార్సింగ్ మండలంలో బ్యాంకు లింకేజ్ ద్వారా 16 కోట్ల 74 లక్షల రూపాయల రుణాలు ఇవ్వాల్సి ఉండగా మూడు నెలల్లో మూడు కోట్ల యాభై నాలుగు లక్షల రూపాయల రుణాలు ఇవ్వడం జరిగిందని అదేవిధంగా స్త్రీ నిధి ద్వారా కోటి 84 లక్షల రూపాయల రుణాలు ఇవ్వాల్సి ఉండగా మూడు నెలలలోనే 36 లక్షల రుణాలు ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఐకెపి ఎపిఎం అశోక్, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు నవనీత, కార్యదర్శి ప్రవళిక, కోశాధికారి నవనీత, సీసీలు శంకర్, సుల్తానా, తోపాటు వివోఏలు వివిధ గ్రామాల గ్రామ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 10 న మంత్రివర్గ సమావేశంలో చట్టబద్ధంగా రిజర్వేషన్ల అమలుకై నిర్ణయం తీసుకోండి లేదా కేంద్రాన్ని ఒప్పించుటకై కోర్టు గడువు తీసుకోవాలని విజ్ఞప్తి



**–పొలాస నరేందర్ అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా...**

**వేములవాడ , జూలై 08 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

జూలై 10 న బుధవారం రోజున జరగనున్న కేబినెట్ సమావేశంలో బీసీ రిజర్వేషన్లు అమలులో చట్టపరంగా పలు నిర్ణయాలు గైకోణాలని,గైకొంటారని బీసీ వర్గాలు కొండంత ఆశతో ఎదిరి చూస్తున్నారని బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు పొలాస నరేందర్ అన్నారు. జూలై 10 న జరగనున్న కేబినెట్ సమావేశంలో స్థానిక ఎన్నికలు జరుపుటకు కేబినెట్ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో చట్టబద్ధంగా, శాస్త్రీయంగా ఎన్నికలను జరుపుటకు నిర్ణయాలను గైకోనాలని,కోర్టు 30 రోజుల్లో రిజర్వేషన్లను ఖరారు చేయాలని ఇచ్చిన తీర్పు మేరకు ఆధార బాదరగా ఆశాస్త్రీయంగా నిర్ణయాలను గైకొనవద్దని పొలాస నరేందర్ ప్రభుత్వాన్ని కోరారు.స్థానిక సంస్థల ఎన్నికలు 42 శాతం రిజర్వేషన్లతో ,చట్టబద్ధంగా, శాస్త్రీయంగా జరుపుటకు ప్రభుత్వానికి అధికారం ఉంటే కేబినెట్లో తీర్మానం చేయండని,అధికారం లేనిచో కోర్టును గడువు కోరి కేంద్రాన్ని ఒప్పించి,మెప్పించి బిల్లుల ఆమోదం పొంది,న్యాయపరంగా ఎలాంటి చిక్కులు రాకుండా ఎన్నికలను నిర్వహించాలని నరేందర్ ప్రభుత్వాన్ని కోరారు.స్థానిక సంస్థల ఎన్నికలు 42 శాతం రిజర్వేషన్లతో చట్టబద్ధంగా, శాస్త్రీయంగా జరుపాలంటే పార్లమెంట్ ఆమోదం పొందాలని, రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్లో చేర్చుతేనే చట్టబద్ధత వస్తుందని న్యాయనిపుణులు తెలియ జేస్తున్న దృష్ట్యా,న్యాయ పరమైన చిక్కులు రాకుండా,ప్రభుత్వం చాల లోతుగా ఆలోచించి,అనుభవజ్ఞుల,మేధావుల,అనుభవాలను, చూచనలను పరిగణలోనికి తీసుకోవాలని,1995 లో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్ లకు , బీసీ రిజర్వేషన్ల విషయంలో కోర్టు తీర్పు మేరకు ఆరు నెలలు అధికారాలు ఇవ్వకుండ లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చాల జాగ్రత్తలు వహించాలని నరేందర్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ఇందిరా నగర్, సుభాష్ నగర్‌లో సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేసిన మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మల్కాజ్‌గిరి జిల్లా జూలై 8 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :** వెంకటాపురం డివిజన్ పరిధిలోని ఇందిరా నగర్ మరియు సుభాష్ నగర్ కాలనీల్లో సీసీ రోడ్ల అభివృద్ధి పనులను మల్కాజ్‌గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఇందిరా నగర్‌లో రూ.13 లక్షలు, సుభాష్ నగర్‌లో రూ.14 లక్షల వ్యయంతో ఈ పనులు ప్రారంభం అయ్యాయి. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ గౌడ్, కాలనీవాసులు, బీఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి వేగంగా అభివృద్ధి పనులను ప్రారంభించడం ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ప్రజానిరతిని సూచిస్తోందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఏ ఈ. అరుణ్, బీఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, మోసిన్, తాజుద్దీన్, జమిందార్, విజయ శేఖర్, సురేష్, రాము, జనార్దన్, సురేష్ రెడ్డి, ప్రభాకర్ గౌడ్, మాన్య, పవన్, సుధాకర్ తదితరులు హాజరయ్యారు.

## అదర్శనగర్ విద్యుత్ సమస్యలపై సమీక్ష చేసిన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మల్కాజ్గిరి జిల్లా జూలై 8 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :** మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అల్వాల్ ప్రాంతంలోని ఆదర్శనగర్, యాదమ్మ నగర్‌ల విద్యుత్ సమస్యలపై చర్చించారు. అదర్శనగర్ మైసమ్మ దేవాలయం సమీపంగా మహా బోధి స్కూల్ ప్రాంతం మీదుగా వెళ్లుతున్న పైలైన్ విద్యుత్ తీగలు ప్రమాదకరంగా ఉన్న నేపథ్యంలో, విద్యుత్ లైన్లను వెంటనే మళ్లించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రజల భద్రత దృష్ట్యా వీలైనంత త్వరగా ఈ మార్పును అమలు చేయాలని సూచించారు. అదేవిధంగా యాదమ్మ నగర్ బస్తీలో నివసిస్తున్న సుమారు 50 కుటుంబాలకు ఇప్పటి వరకు వ్యక్తిగత మీటర్లు లేని కారణంగా వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఎమ్మెల్యే ఆందోళన వ్యక్తం చేశారు. వారికి బల్క్ కనెక్షన్ల రూపంలో విద్యుత్ మీటర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించగా, విద్యుత్ శాఖ అధికారులు ఈ ప్రతిపాదనకు సానుకూలతను వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ ఏడీఈ రామాచారి, ఏఈ సమ్మయ్య, బీఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, కృష్ణారెడ్డి, సురేష్, సోమయ్య, రాము, సుధాకర్, ఆదర్శనగర్, యాదమ్మ నగర్ బస్తివాసులు పాల్గొన్నారు.

## బస్తీలలో ప్రజా సమస్యలపై పర్యటన చేసిన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి




**మల్కాజ్గిరి జిల్లా జులై 8 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని** : మల్కాజ్గిరి జిల్లా అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోని మచ్చ బొల్లారం డివిజన్ లోని బేడ బుడగ జంగాల బస్తీ, బటన్ గూడ, మధుర నగర్, మంగళ్ బస్తి లలో జిహెచ్ఎంసి అధికారులు, స్థానిక బస్తీ, కాలనీవాసులు, బిఆర్ఎస్ నాయకులతో కలిసి పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకొన్న మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి. బేడ బుడగ జంగాల బస్తీలో నాలాలో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించాలని, వీధి దీపాలు వేయించాలని, నిరుపయోగంగా ఉన్న పబ్లిక్ టాయిలెట్ ను తొలగించాలని, అమ్మవారి దేవాలయానికి ఆర్థిక సహాయం అందజేస్తానని తెలిపారు. మధుర నగర్ కాలనీలో డ్రైనేజీ ఓవర్ ఫ్లో వల్ల లోతట్టు ప్రదేశాల్లో రోడ్లపై వర్షపు నీరు, డ్రైనేజీ చేరుకుంటుందని దీనికి స్ట్రామ్ వాటర్ డ్రైన్ నిర్మించాలని, పార్కును అభివృద్ధి పరచాలని , త్రాగునీరు సమస్య పరిష్కరించాలని, స్థానికులు కోరగా వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేశారు. అదేవిధంగా మంగళ బస్తి లో సీసీ రోడ్డు వేయించాలని బోర్వెల్ రిపేర్ చేయించాలని, సీసీ రోడ్లు వేయించాలని, ఈ యొక్క కార్యక్రమంలో కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ గౌడ్, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం డి ఈ రఘు, ఏఈ రవళి, జలమండలి మేనేజర్ సృజయ్ , వర్క్ ఇన్స్పెక్టర్ అఫ్రోజ్ , బిఆర్ఎస్ నాయకులు డోలి రమేష్, శోభన్ బాబు, లక్ష్మణ్ యాదవ్, వెంకటేష్ యాదవ్, మల్లేష్ యాదవ్, పవన్, మహేష్ , కార్తిక్, జయ పాల్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, రేవంత్ రెడ్డి, దేవేందర్, వెంకటేష్, సతీష్, రాజేష్, స్థానిక కాలనీవాసులు అశోక్, కార్తీక్, పవన్, మధు, నాగేశ్వరరావు, ప్రదీప్ రత్నకుమారి, నాయకులు కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ భవన్ ప్రజావాణిలో పాల్గొన్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్



**సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూలై 8 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని** : ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా టీపీసీసీ ఆధ్వర్యంలో గాంధీ భవన్‌లో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం విజయవంతంగా సాగింది. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ప్రత్యేకంగా పాల్గొన్నారు. ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు ప్రజల మధ్యకు వచ్చిన ఎమ్మెల్యే, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుండి వినతిపత్రాలను స్వీకరించారు. ఒక్కొక్క సమస్యను శ్రద్ధగా విని, అవసరమైన సందర్భాల్లో సంబంధిత శాఖల అధికారులతో నేరుగా ఫోన్ ద్వారా మాట్లాడి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. ప్రజలు తమ సమస్యలు చెప్పగానే వెంటనే స్పందించిన ఎమ్మెల్యే గణేష్, అక్కడికక్కడే వినతిపత్రాలపై ఎన్‌డార్స్‌మెంట్ చేసి సంబంధిత శాఖలకు పంపారు. సమస్యలపై వెంటనే స్పందిస్తూ, కార్యాచరణను సూచించడంతో ప్రజల్లో నూతన ఆత్మవిశ్వాసం నెలకొంది. టీపీసీసీ చేపడుతున్న ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలు పార్టీ నేతల దృష్టికి తీసుకురావడం, ప్రత్యక్షంగా స్పందన లభించడం గమనార్హం. ఈ కార్యక్రమం ప్రజలకు, అధికారులకు మధ్య సత్వర పరిష్కార వేదికగా నిలుస్తోంది.

## యాదవ సంఘం ఆధ్వర్యంలో మహంకాళి బోనాలు



**గంభీరావుపేట. జులై 8 మన వార్త ప్రతినిధి.**
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో శ్రీ కృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో, మంగళవారం రోజున ఘనంగా మహంకాళి బోనాలు నిర్వహించారు. ప్రతి ఇంటి నుండి బోనాన్ని ఎత్తుకొని మహిళలు ఆలయానికి బయలుదేరారు. అనంతరం అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. శివసత్తుల పూనకాలు పోతురాజుల విన్యాసాలు యువకుల కేరింతలు డప్పు చప్పట్లు మధ్య ఘనంగా ఊరేగించారు. మహిళలు, పెద్దలు చిన్నారులు ఆలయానికి చేరుకొని వర్షాలు బాగా కురవాలని పాడిపంటలతో ఇంటిలిపాలిది సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ యాదవ్ సంగం నాయకులు, సభ్యులు మహిళలు, చిన్నారులు, పాల్గొన్నారు.

## విద్యార్థులచే మహా శోభయాత్ర నిర్వహించిన ఎబివిపి



**జహీరాబాద్, జులై 8 (మన వార్త):** శాసన సభ నియోజకవర్గ కేంద్రం జహీరాబాద్ పట్టణంలో 77 వ జాతీయ విద్యార్థి దినోత్సవాన్ని జరిపారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఎబివిపి ఆధ్వర్యంలో మహా శోభాయాత్ర నిర్వహించారు. ఆచార్య డిగ్రీ కళాశాల నుండి పట్టణంలోని జాతీయ రహదారి 65 మీదుగా సుమారు 1500 వందల మంది ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులచే కొనసాగిన శోభాయాత్ర ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణం వరకు నిర్వహించారు. ట్రాఫిక్ సమస్యలు ఏర్పడకుండా జహీరాబాద్ పోలీసు అధికారులు బందోబస్తు ఏర్పాటు చేసి, విద్యార్థుల శోభ యాత్రకు రక్షణ కల్పించారు.

## బీజేపీలో ఉన్న బీసీ నేతలకు ఆత్మగౌరవం వుంటే వెంటనే రాజీనామా చేయాలి



**-కరీంనగర్ జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బొంగోని శ్రావణ్ గౌడ్...**

**శంకరపట్నం:జూలై 08(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర అధ్యక్ష పదవి బీసీలకు ఇస్తానని ఆశ చూపి చివరికి బీజేపీ బీసీలను మోసం చేసిందని, 60 శాతం జనాభా వున్న బీసీలను కాదని ఒక శాతం వున్న అగ్రకుల సామాజిక వర్గానికి పార్టీ అధ్యక్షుడిగా బీజేపీ కట్టబెట్టి బీసీలను దగా చేసిందని అందుకు బీజేపీలో ఉన్న బీసీ నాయకులు ఏమాత్రం ఆత్మగౌరవం వున్నా తక్షణమే రాజీనామా చేయాలని కరీంనగర్ జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బొంగోని శ్రవణ్ డిమాండ్ చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీసీని సీఎం చేస్తానని బీజేపీ చివరికి ఫ్లోర్ లీడర్ గా కూడా అగ్రకులానికి చెందిన మహేశ్వర్ రెడ్డికి కట్టబెట్టి మాటలకు చేతలకు ఎక్కడా పొంతన లేదని రుజువు చేసుకుందని విమర్శించారు. బీజేపీ అంటే ఇప్పుడు బ్రాహ్మణ జనతా పార్టీగా మారిపోయిందని బీసీలను మోసం చేసిన బీజేపీని ఈరోజు నుండి బీసీల ద్రోహిగా భావించాలన్నారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో బీజెపిని బీసీలే రాజకీయంగా భూస్థాపితం చేస్తారని బొంగోని శ్రవణ్ పేర్కొన్నారు.

## దివంగత కి శే వైయస్సార్ జయంతి వేడుకలు



**గంభీరావుపేట. జూలై 8 మన వార్త ప్రతినిధి**
గంభీరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యండి హమీద్ ఆధ్వర్యంలో దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి 76 వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఇ సందర్భంగా మాట్లాడుతు వైఎస్ రాజశేఖరరెడ్డి పేరు వినగానే ప్రతి ఒక్కరికి ముందుగా గుర్తుకు వచ్చే అంశాలు ఆరోగ్యశ్రీ 108,104, ఆరోగ్య వాహన సేవలు, విధ్యార్థులకు ఫీజురియంబర్స్ మెంట్, విధ్యా వైద్యం కొరకు పెద్ద పీటవేశారు సామాన్యుడి జీవితానికి సంబంధించిన పథకాలకు రాష్ట్ర ప్రజలు హర్షం వ్యక్తం చేశారన్నారు, ముఖ్యంగా ఆరోగ్యశ్రీ పథకం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు, వైయస్సార్ 2023 లో చేసిన పాదయాత్రలో భాగంగా రాష్ట్ర ప్రజల కష్ట సుఖాలను నేరుగా తెలుసుకుని, 2004 లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన వెంటనే ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ ఆరోగ్యశ్రీ ఫీజు రీయింబర్స్ మెంట్ ఇలా ప్రజల సంక్షేమ పథకాలు ఎన్నో కల్పించిన నాయకుడు వైఎస్సార్ అంటూ గుర్తు చేశారు, 2009 లో ఎన్నికలలో భాగంగా వైయస్సార్ చేసిన సేవలను గుర్తించిన ప్రజలు రెండవసారి ముఖ్యమంత్రి పదవి బాధ్యతలు పొంది కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేశారని ఆయన అన్నారు, వైయస్సార్ రాజకీయ చరిత్రలో ఎన్నడు ఓటమి ఎరుగని మహానేతగా అంటూ అభివర్ణించారు, ఆరుసార్లు ఎమ్మెల్యేగా నాలుగుసార్లు ఎంపీగా గెలిచి రెండుసార్లు రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి ప్రజల మన్నలను పొందిన మహా నాయకులు వైయస్సార్ ని కొనియాడారు, ప్రజల సమస్యలపై నిబద్ధతతో పనిచేసి ప్రజల గుండెల్లో ప్రత్యేక స్థానం పొందారన్నారు, వైయస్సార్ జయంతి సందర్భంగా ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా ఆయన చేసిన సేవలు స్మరించుకుంటూ న్నారు, వైయస్సార్ గారు చరిత్రలో వెలుగు బంగారంలా నిలిచిన మహా నాయకుడిగా వెలిగారన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మూల రామచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ అక్కపెల్లి బాలయ్య, సోషల్ మీడియా శంకర్, పాక్స్ డైరెక్టర్ మల్యాల రాజీవ్, ఏ ఎం సిడైరెక్టర్ ఎడబోయిన ప్రభాకర్, పార్టీ సీనియర్ నాయకులు నుశ్రుతుల్లా, బంగ్లా రాజు గౌడ్, యువనాయకులు దేశెట్టి రాజశేఖర్, మల్లయ్య యాదవ్ యెశాల వెంకటి బంటు ప్రసాద్ లక్కం నాంపల్లి, బాబు, ఎగదండి మహేష్, టేకుమల్ల ప్రవీణ్ లక్ష్మణ్ మరియు తదీతరులు పాల్గొన్నారు.

## యాదవ సంఘం ఆధ్వర్యంలో మహంకాళి బోనాలు



**గంభీరావుపేట. జులై 8 మన వార్త ప్రతినిధి.**
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో శ్రీ కృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో, మంగళవారం రోజున ఘనంగా మహంకాళి బోనాలు నిర్వహించారు. ప్రతి ఇంటి నుండి బోనాన్ని ఎత్తుకొని మహిళలు ఆలయానికి బయలుదేరారు. అనంతరం అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. శివసత్తుల పూనకాలు పోతురాజుల విన్యాసాలు యువకుల కేరింతలు డప్పు చప్పట్లు మధ్య ఘనంగా ఊరేగించారు. మహిళలు, పెద్దలు చిన్నారులు ఆలయానికి చేరుకొని వర్షాలు బాగా కురవాలని పాడిపంటలతో ఇంటిలిపాలిది సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ యాదవ్ సంగం నాయకులు, సభ్యులు మహిళలు, చిన్నారులు, పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**హనుమకొండ జులై 08(మనవార్త ప్రతినిధి):** వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని ఈవీఎం గోదాములను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మంగళవారం సందర్శించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూములను జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలించారు. స్ట్రాంగ్ రూములకు వేసి ఉన్న సీల్‌లను, కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల నిఘా, పర్యవేక్షణ, రికార్డుల నిర్వహణ గురించి ఎన్నికల విభాగం అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ప్రసాదరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలను సందర్శించిన ఇంటర్ బోర్డు జాయింట్ సెక్రెటరీ బృందం



**-ఇంటర్ తో పాటు ఇంజనీరింగ్ వరకు ఎటువంటి ఫీజు లేదు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 08 / మన వార్త జిల్లా ప్రతినిధి**
తెలంగాణ ఇంటర్ బోర్డు కమిషనర్ శ్రీకృష్ణ ఆదిత్యనాథ్ ఐఎఎస్ ఆదేశాల మేరకు మంగళవారం రోజు ఇంటర్ బోర్డు జాయింట్ సెక్రెటరీ మరియు ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిశీలకులు భీమ్ సింగ్ భువనగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించడం జరిగింది. ఈ సందర్బంగా వారు విద్యార్థులకు అధ్యాపకులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ కళాశాలలో కనీస వసతులు సమకూర్చుట కొరకు రూ. 5.6 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది అని తెలిపారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ఇంటర్ విద్యార్థులకు ఉచిత విద్యతోపాటు ఉచిత పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయబడినదని , ప్రభుత్వ కళాశాలలో చదువు కుంటున్నటువంటి విద్యార్థులకు ఇంజనీరింగ్ లో ఎటువంటి ఫీజు లేకుండా విద్యార్థులకు ఉచిత ప్రవేశాలు కల్పిస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. కావున విద్యార్థులు మరియు తల్లిదండ్రులు ఇట్టి సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని కళాశాల ప్రిన్సిపాల్ పాపిరెడ్డి తెలిపారు.

# ఇంటి స్థలాలు సాధించేవరకు పోరాటం ఆగదు



**–సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి. జహంగీర్...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 08 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని సర్వే నెంబర్ 700లో 25 సంవత్సరంలో నిరుపేదలందరికీ 125 మందిని ఎంపిక చేసి వాళ్ళందరికీ పట్టా పత్రాలను ఇచ్చారు. ఇప్పటికే 20 సంవత్సరాలు అయింది అనేక సందర్భాల్లో పేదలు ఆందోళనలు , పోరాటం చేశారు. ఆ భూమిని చదును చేస్తాం..అని చెప్పారు.. కానీ ఇంతవరకు స్థలాలు ఇవ్వలేదు. అందుకే సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పేదలందరు కూడా పట్టా పత్రాలు ఉన్నవాళ్లు గుడిసెలు వేసుకున్నారా , అలాగే పేదవాళ్లు ఇంటి జాగా లేనివారందరూ వచ్చి ఇక్కడ గుడిసెలు వేసుకున్నారు. అయితే ఈ సందర్భంగా తాసిల్దార్ ఈరోజు వచ్చారు.. అలాగే పోలీసు యంత్రాంగం వచ్చింది. అయినా స్థలాలు సాధించేంత వరకు మేము గుడిసెలోనే ఉంటామని తేల్చి చెప్పారు. మంగళవారం సాయంత్రం 5 గంటలకు చర్చలకు రండి అని చెప్పడం జరిగింది. ఇంట్లో ఇళ్ల స్థలాలు పేదల యొక్క హక్కు కుటుంబ అవసరాలు పెరుగుతున్నాయి.. పేదల కుటుంబాలు 20 సంవత్సరాలకు పట్టా పత్రాలు (సర్టిఫికెట్) ఇస్తే ఇప్పటివరకు ఒక్కొక్క ఇంట్లో ఇద్దరు ముగ్గురు కిరాయి ఉన్నటు వంటి పరిస్థితులు చాలామంది ఆవేదన ఉంది. మా కుటుంబంలో చనిపోయిన కూడా కిరాయి ఇళ్లల్లో ఉంచట్లేదని , చాలా తీవ్రమైన ఆవేదనకు గురవుతున్నారు. అందుకే స్థానిక శాసనసభ్యులు ఈ విషయంలో చొరవ తీసుకుని ఇంటి స్థలాలు ఇప్పించాలి ఇక్కడ పేదలందరికీ ఇంటి స్థలాలు వచ్చే విధంగా ఎమ్మెల్యే తగిన ప్రయత్నం చేయాలి అలాగే జిల్లా కలెక్టర్ కూడా ఈ స్థలాన్ని సందర్శించాల్సిందిగా మేం విజ్ఞప్తి చేస్తున్నాం. న్యాయమైనటువంటి విషయంలో ప్రభుత్వ సహకరించాలి..లేదనుకుంటే సిపిఎం పార్టీ పోరాటాలు కొనసాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఇండ్లు పేదలు తదితరులు పాల్గొన్నారు.

# బూత్ లెవెల్ ఆఫీసర్స్ కు జాతీయ శిక్షణ కార్యక్రమం



**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 08 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ఫారం- 6 , 7 , 8 కొత్త ఓటరు నమోదు , మార్పులు చేర్పులు , మరణించిన వారిని తొలగించుట పట్ల బూత్ లెవెల్ ఆఫీసర్స్ పూర్తి అవగాహన కలిగి ఉండాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. మంగళవారం రోజు యాదగిరిగుట్ట మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు మండలాల్లో బూత్ లెవెల్ ఆఫీసర్స్ కు జాతీయ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఫారం 6 , 7 , 8 ఫారం నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవచ్చన్నారు. ఓటర్ జాబితాలో అవసరమైన చోట పాత ఫోటోలు తొలగించి , ఓటర్ల నూతన ఫోటోలు అప్లోడ్ చేయాలన్నారు. పేర్లలో తప్పులను సవరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి సవరించాలన్నారు. ఫారం 6 ద్వారా కొత్త ఓటర్లు నమోదు చేయాలని కుటుంబ సభ్యులంతా ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు నమోదు అయ్యేలా చూడాలని బూత్ లెవెల్ అధికారులకు సూచించారు. మరణించిన వారి పేర్లను తొలగించేందుకు నిబంధనలు పాటించి ఫారం 7 ద్వారా తొలగించాలని , మరణ ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా పొందాలని తెలిపారు. షిఫ్టింగ్ , పేరు మార్పిడిలు కొరకు ఫారం 8 వినియోగించాలన్నారు. అనంతరం యాదగిరిగుట్టలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అందజేస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మధ్యాహ్నం భోజనం కింద విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందిస్తున్నారా లేదా అని వార్డెన్ , సంబంధిత అధికారిని అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం తాజా కూరగాయలతో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని అదనపు కలెక్టర్ అన్నారు. తదుపరి అదనపు కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ మెనూ ప్రకారం రోజు రుచికరమైన ఆహారం అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన ఆహారం తీసుకుంటూ జ్ఞాపకశక్తిని పెంచుకొని మంచిగా చదువుకొని మంచి మార్కులతో ఉత్తీర్ణత పొందాలని అదనపు కలెక్టర్ విద్యార్థులకు సూచించారు.

అదరపు కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.

# విద్యార్థిని విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు




**–చట్టాలు టోల్ ఫ్రీ నెంబర్ 1098 15100 అంశాలపై అవగాహన..**

**–హాజరైన జిల్లా న్యాయస్థాన కార్యదర్శి మాధవి లత..**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 08 / మన వార్త జిల్లా ప్రతినిధి**

జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు , జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు వారి సూచనల మేరకు సంస్థ కార్యదర్శి వి మాధవిలత గూడూరు లోని బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ లో విద్యార్థిని , విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి కళాశాల విద్యార్థులకు ర్యాగింగ్ నిషేధ చట్టాలు , ఫోక్సో చట్టాలు , విద్యా హక్కు చట్టం , మాదకద్రవ్య నిషేధ చట్టము దాని వలన కలిగే దుష్ఫలితాలు , సైబర్ నేరాలు శిక్షలు మరియు పర్యావరణ పరిరక్షణ చట్టం , న్యాయ సేవ అధికార సంస్థ చట్టం , న్యాయ సహాయము , కావాల్సిన అర్హతలు , టోల్ ఫ్రీ నెంబర్ 1098 , 15100 అంశాలపై అవగాహన కల్పించారు. బాల సంరక్షణ సమితి అధ్యక్షురాలు బండారు జయశ్రీ జువెనైల్ జస్టిస్ చట్టం , బాలల సంరక్షణకై సమితి అందిస్తున్న సేవలు అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రామకృష్ణ రెడ్డి , డైరెక్టర్ ఎస్. సుబ్రహ్మణ్యం , ఉపాధ్యాయులు , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకులకు సవాల్ విసిరిన బి ఆర్ ఎస్ కార్పొరేటర్లు



**హనుమకొండ జులై 08(మనవార్త ప్రతినిధి):** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లో కాంగ్రెస్ నాయకులు గొంతు నొక్కుతున్నారని బి ఆర్ ఎస్ కార్పొరేటర్లు ఆరోపించారు. ఈ సందర్భంగా బాలసముద్రంలోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి మీడియా సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మాట్లాడుతూ కౌన్సిల్ లో ప్రతిపాదించినటువంటి ఏజెండా అంశాలను ప్రస్తావిస్తే కాంగ్రెస్ నాయకులు,మేయర్,మా మైకులు కట్ చేస్తున్నారని తీవ్రంగా ధ్వజమెత్తారు. కౌన్సిల్ లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చ జరిగినప్పుడు ఫండ్స్ అన్నీ కూడా కాంగ్రెస్ కార్పోరేటర్లకే కేటాయిస్తున్నారని అన్నారు. దీన్ని బి ఆర్ ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. మీడియా సమావేశంలో 45 వ డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ ఇండ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ భద్రకాళి చెరువు మీద చర్చ అంటే కాంగ్రెస్ నాయకులు భయపడుతున్నారని,చర్చ జరిగితే కాంగ్రెస్ అవినీతి బయటపడుతుందని భయపడుతున్నారని అన్నారు. భద్రకాళి చెరువును పూడుస్తూ,చెరువు విస్తీర్ణాన్ని తగ్గిస్తున్నారని అన్నారు. చెరువు పూడిక పనులను మంత్రి పొంగిలేటి అనుచరుడికి ఇచ్చారని, అధికారులు ఎఫ్టిఎల్ పరిధిని ఎందుకు తగ్గిస్తున్నారో తెలుపాలన్నారు. ఇటీవల చెరువులో ఒక వ్యక్తి చనిపోయిన ఉదాంతాన్ని గుర్తు చేశారు. చెరువులో మట్టి పోసి చెరువును కట్టను రెండింటిని వేరు చేస్తున్నారని,ఖాళీ చేసినటువంటి భూమిని కొంతమంది కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. దాన్ని అడ్డుకోబోయిన మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ ను అధికారులు, నాయకులు ఎందుకు అడ్డుకుంటున్నారో తెలపాలన్నారు. చెరువు పై ఆధారపడి ఎంతో మంది మత్స్యకారులు ఉపాధి పొందుతున్నారని,ఈ పూడిక వల్ల చెరువు మొత్తం ఖాళీ చేయడం వల్ల మత్స్యకారులు ఉపాధి కోల్పోయి, తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. చనిపోయిన వ్యక్తి కుటుంబానికి ఎక్స్గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అండర్ డ్రైన్ కోసం రూ. 5 వేల కోట్లు కేటాయించారని,కానీ ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదని అన్నారు. ప్రభుత్వం చేస్తున్నటువంటి అవినీతి పనులకు సహకరిస్తున్నటువంటి అధికారులు భవిష్యత్తులో తీవ్ర పరిణామాలను ఎదుర్కొంటారని,ఇందిరమ్మ ఇళ్ల కోసం కొంతమంది వ్యక్తులు డబ్బులు వసూలు చేస్తూ,అవినీతికి పాల్పడుతున్నారని,అర్హులైనటువంటి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు అందకపోతే ప్రజాప్రతినిధులు,కలెక్టర్ల ఇళ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు బొంగు అశోక్ యాదవ్,చెన్నం మధు, సోదా కిరణ్,బోయినపల్లి రంజిత్ రావు,ఇమ్మడి లోహిత రాజు,సంకు నర్సింగారావు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# అల్వాల్ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జూలై 9 సమ్మెను విజయవంతం చేయాలని పిలుపు




**మల్కాజ్గిరి జిల్లా జూలై 8 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని:** అల్వాల్ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కే. రవిచంద్రన్ కార్మికుల సమస్యలపై కీలక అంశాలను ఉద్ఘాటించారు. జూలై 9న నిర్వహించనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని, కార్మికులు సంఘటితంగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనంగా రూ. 26,000 ఇవ్వాలని, వారిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లు కార్మిక హక్కులను కాలరాసే విధంగా ఉన్నాయని విమర్శించారు. వెంటనే అవి రద్దు చేయాలని, అలాగే సంఘటిత మరియు అసంఘటిత కార్మికులందరికీ రూ. 9,000 నెలవేతన పెన్షన్ ఇవ్వాలని సూచించారు. అలాగే, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను నిలిపివేయాలని, స్కీమ్ వర్కర్లకు కనీస వేతనం, ఈఎస్ఐ, పిఎఫ్, గ్రాట్యుటీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర ఎం.ఎస్.పి ఇవ్వాలని, పాత పెన్షన్ విధానాన్ని తిరిగి అమలు చేయాలని, ఎన్ పి ఎస్. యుపిఎస్ విధానాలను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి జి. మహేందర్, మున్సిపల్ సంఘం జిల్లా కార్యదర్శి బి ఐ.శ్రీనివాస్, ఉప ప్రధాన కార్యదర్శి బి. నరేందర్, అల్వాల్ సర్కిల్ అధ్యక్షుడు సయ్యద్ కౌసర్, డి.ఎన్. శేఖర్, జె. తిరుపతి, డి. బాలరాజ్, ఏ. నరసింహ, జి. సతీష్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# వైయస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ప్రభుత్వ విప్



**–ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 08 / మన వార్త జిల్లా ప్రతినిధి**

మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ఆర్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా హైదరాబాద్ లోని బంజారాహిల్స్ మినిస్టర్ క్వార్టర్స్ లో ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య వైయస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ వైయస్ఆర్ పేరు వినగానే ప్రతి ఒక్కరికి గుర్తొచ్చే అంశాలు.. ఆరోగ్యశ్రీ , 108 అత్యవసర వాహన సేవ , 104 ఆరోగ్య సేవలు , విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ , అన్ని సామాన్యుడి జీవితానికి సంబంధించి ఆయన ఆవిష్కరించిన పథకాలు ప్రజల జీవితాల్లో చెరగని ముద్ర వేశాయి. ముఖ్యంగా ఆరోగ్య రంగంలో ఆరోగ్యశ్రీ పథకం దేశానికి ఆదర్శంగా నిలిచింది. అభివృద్ధి సంక్షేమం రెండింటిని సమన్వయ పరుచుకుంటూ పరిపాలన సాగించి ప్రభుత్వమంటే ఇలా ఉండాలి అనేలా చేసిన మహానేత మహనీయుని ఆశలు సాధించాలని ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఆయిలయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# ఇంటి స్థలాలు సాధించేవరకు పోరాటం ఆగదు



**–సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి. జహంగీర్...**
**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 08 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని సర్వే నెంబర్ 700లో 25 సంవత్సరంలో నిరుపేదలందరికీ 125 మందిని ఎంపిక చేసి వాళ్ళందరికీ పట్టా పత్రాలను ఇచ్చారు. ఇప్పటికే 20 సంవత్సరాలు అయింది అనేక సందర్భాల్లో పేదలు ఆందోళనలు , పోరాటం చేశారు. ఆ భూమిని చదును చేస్తాం..అని చెప్పారు.. కానీ ఇంతవరకు స్థలాలు ఇవ్వలేదు. అందుకే సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పేదలందరు కూడా పట్టా పత్రాలు ఉన్నవాళ్లు గుడిసెలు వేసుకున్నారా , అలాగే పేదవాళ్లు ఇంటి జాగా లేనివారందరూ వచ్చి ఇక్కడ గుడిసెలు వేసుకున్నారు. అయితే ఈ సందర్భంగా తాసిల్దార్ ఈరోజు వచ్చారు.. అలాగే పోలీసు యంత్రాంగం వచ్చింది. అయినా స్థలాలు సాధించేంత వరకు మేము గుడిసెలోనే ఉంటామని తేల్చి చెప్పారు. మంగళవారం సాయంత్రం 5 గంటలకు చర్చలకు రండి అని చెప్పడం జరిగింది. ఇంట్లో ఇళ్ల స్థలాలు పేదల యొక్క హక్కు కుటుంబ అవసరాలు పెరుగుతున్నాయి.. పేదల కుటుంబాలు 20 సంవత్సరాలకు పట్టా పత్రాలు (సర్టిఫికెట్) ఇస్తే ఇప్పటివరకు ఒక్కొక్క ఇంట్లో ఇద్దరు ముగ్గురు కిరాయి ఉన్నటు వంటి పరిస్థితులు చాలామంది ఆవేదన ఉంది. మా కుటుంబంలో చనిపోయిన కూడా కిరాయి ఇళ్లల్లో ఉంచట్లేదని , చాలా తీవ్రమైన ఆవేదనకు గురవుతున్నారు. అందుకే స్థానిక శాసనసభ్యులు ఈ విషయంలో చొరవ తీసుకుని ఇంటి స్థలాలు ఇప్పించాలి ఇక్కడ పేదలందరికీ ఇంటి స్థలాలు వచ్చే విధంగా ఎమ్మెల్యే తగిన ప్రయత్నం చేయాలి అలాగే జిల్లా కలెక్టర్ కూడా ఈ స్థలాన్ని సందర్శించాల్సిందిగా మేం విజ్ఞప్తి చేస్తున్నాం. న్యాయమైనటువంటి విషయంలో ప్రభుత్వ సహకరించాలి..లేదనుకుంటే సిపిఎం పార్టీ పోరాటాలు కొనసాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఇండ్లు పేదలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలి



**-యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 08 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం రోజు బీబీనగర్ మండలంలోని రుద్రవెల్లి , గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పురోగతిలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులు త్వరగా పూర్తి చేయాలని లబ్ధిదారులతో మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చిన నిర్ణీత సమయంలో లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లు కట్టు కోవాలన్నారు. ఇండ్లకు సంబంధించిన మెటీరియల్ ను తెచ్చుకోవడానికి డబ్బులు లేకపోతే మహిళా సంఘాల ద్వారా లోన్ ఇప్పించి ఇండ్ల పనులు చేపట్టాలన్నారు. అనంతరం ప్రభుత్వం జమ చేసిన తదుపరి తిరిగి చెల్లించవచ్చని సూచించారు. నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలన్నారు. ఎంత తొందరగా పూర్తి చేసుకుంటే ప్రతి సోమవారం మీ ఖాతాలో ఇందిరమ్మ ఇండ్ల డబ్బులు జమ చేస్తుందన్నారు. లబ్ధిదారులు ఇంటి పనులు శరవేగంగా పూర్తి చేసి గృహ ప్రవేశం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.

# కీసర మండలం రాంపల్లి యువజన సంఘాల ఆధ్వర్యంలో భారీ ధర్నా



**కీసర జూలై 08 (మన వార్త ప్రతినిధి)**

మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం మున్సిపాలిటీ రాంపల్లి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం రాంపల్లి యువజన సంఘాల ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజకీయ నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.యమనంపేట నుండి రాంపల్లి సిగ్నల్ వరకు, అలాగే రాంపల్లి నుండి చర్లపల్లి వరకు జరుగుతున్న రోడ్డు వెడల్పు పనులు నత్తనడకన సాగుతుండటం పట్ల నిరసన వ్యక్తం చేశారు. పనుల్లో జాప్యం కారణంగా అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయాన్నే పనులకు వెళ్లే కార్మికులు, పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు వందలాది మంది ఇదే రోడ్డు గుండా ప్రయాణిస్తున్నారని, రోడ్డు మరమ్మతుల వల్ల వారికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు.గుంతలు తవ్వి కొన్ని నెలలుగా కేవలం కంకర పోసి వదిలేయడం వల్ల ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ రోడ్డు వెడల్పు పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని యువజన సంఘాల నాయకులు కాంట్రాక్టర్లను, అధికారులను హెచ్చరించారు. లేనిపక్షంలో రాంపల్లి యువజన సంఘాల తరఫున భారీ నిరాహార దీక్షకు దిగేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.

## ఆధునిక పద్ధతిలో వ్యవసాయం చేసిన రైతుకు

# వ్యవసాయ అధికారుల సన్మానం



**నార్సింగి, జులై 7 (మన వార్తా ప్రతినిధి నరేందర్)** వ్యవసాయం లో రోజు రోజుకు పెట్టుబడులు పెరిగి రైతులకు లాభాలు తగ్గిపోతున్నాయి. దానికితోడు కూలీల కొరత కూడా విపరీతంగా వేధిస్తోంది. ప్రస్తుత కాలంలో ఎకరా పొలంలో వరి పండించాలంటే రైతులకు వచ్చే లాభం కన్నా పెట్టుబడే అధికంగా ఉంటుందని రైతులు వాపోతున్నారు. దీంతో రైతులు వరి పండించాలంటేనే భయపడే పరిస్థితి వచ్చింది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అనంతరం ప్రభుత్వం వ్యవసాయానికి అధిక ప్రాధాన్యం ఇవ్వడం మొదలుపెట్టింది. అనేక రకాల రైతు సంక్షేమ పథకాలను తీసుకుని వచ్చి రైతులకు ప్రోత్సహించింది. వ్యవసాయ శాస్త్రవేత్తలు నిత్యం అధ్యయనాలు చేసి, నూతన శాస్త్రీయ పద్ధతులను ప్రవేశ పెట్టి తక్కువ పెట్టుబడి తో అధిక దిగుబడి సాధించేలా రైతులను ప్రోత్సహిస్తూ వచ్చింది. అందులో భాగంగానే డ్రమ్ సీడర్ విధానంలో విత్తనాలను నాటడం. డ్రమ్ సీడర్ విధానం ద్వారా విత్తితే ఎకరాకు 8-10 కిలోల విత్తనాలు సరిపోతాయి. అదే మామూలు పద్ధతిలో అయితే 30 కిలోల విత్తనం అవసరమవడం తో పాటు, ఈ పద్ధతి ద్వారా సమయం కూడా ఆదా అవుతుంది. అంతే కాకుండా గింజ గింజ కు మధ్య దూరం పెరగడం వల్ల రోగాలు తెగుళ్లు రాకుండా, దోమపోటు కూడా రాకుండా నివారించవచ్చు. డ్రమ్ సీడర్ ద్వారానే విత్తుకునేలా రైతులను ప్రోత్సహించి వారికి అవగాహన కలిపిస్తూ వచ్చారు. మంగళవారం నార్సింగి గ్రామంలో డ్రమ్ సీడర్ విధానంలో వ్యవసాయం చేసిన గుర్రాల స్వామి కి వ్యవసాయ అధికారులు సన్మానం చేశారు. రైతులు పెట్టుబడి తగ్గించుకుని, అధిక లాభాలు సాధించాలని మండల వ్యవసాయ అధికారులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి హరి ప్రసాద్, విస్తరణ అధికారిని విజృంభణ, రైతులు స్వామి, దాయం యాదగిరి, సంద సిద్దయ్య, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి తోటి మహిళలకు వివరించాలి




**-ప్రతి మహిళ ఆర్థికంగా బలోపేతం కావాలి..**

**-జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు..**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 08 / మన వార్త జిల్లా ప్రతినిధి**

మహిళ సమాఖ్య సభ్యులందరూ గ్రామాలలో ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి తోటి మహిళలకు విరివిగా వివరించి ప్రతి మహిళ ఆర్థికంగా బలోపేతం కావాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు అన్నారు. మంగళ వారం రోజు బీబీనగర్ మండలంలోని మండల సమాఖ్య కార్యాలయంలో ఇందిరా మహిళ శక్తి సంబరాల్లో భాగంగా అదనపు కలెక్టర్ హాజరై పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మహిళ సమాఖ్య సభ్యులందరు ప్రతి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం అందిస్తున్న అన్ని సదుపాయాలను విద్యా బోధన గురించి తల్లి దండ్రులకు వివరించి పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా చూడాలన్నారు. అలాగే అంగన్వాడీ సెంటర్ లలో పిల్లలకు మంచి పౌష్టిక ఆహారం మరియు ఎగ్ బిర్యానీ ఇస్తున్నారా లేదా చూడాలని తెలిపారు. స్కూల్ యూనిఫామ్స్ కుట్టడం పూర్తి అయిందా..లేదా.. అని అడిగి తెలుసుకున్నారు. అన్ని స్కూల్స్ కు యూనిఫమ్స్ చేరయా , కుట్టు కులీ డబ్బులు వచ్చాయా అని అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ లబ్ధిదారులు ఎవరైనా ఇంటి నిర్మాణం చేసుకోక ఉంటే వారికి మొదటగా ఒక లక్ష రూపాయలు మహిళా సంఘాల నుండి అప్పు ఇచ్చి ఇళ్ళు మొదలు పెట్టేలా చూడాలన్నారు. బ్యాంకు లింకేజి రికవరీ పెండింగ్ లేకుండా చూడాలని చెప్పడం జరిగింది. మహిళా సమాఖ్య సభ్యులు తమ తమ పరిధిలో ఉన్న మహిళలకు ప్రభుత్వం మహిళల పై ప్రత్యేక చొరవ చూపుతుందని దానికి అనుగుణంగా ప్రతి మహిళ ఆర్థికంగా బలోపేతం అవుతారన్నారు. అనంతరం బీబీనగర్ మండలంలో ని పీహెచ్సీ ని స్థానిక సంస్థల అదనప కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. డాక్టర్ , సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ సమయానికి వైద్యం అందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సిబ్బంది అందరు ఖచ్చితంగా సమయానికి విధులకు హాజరై ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలన్నారు. సిబ్బంది యొక్క హాజరు రిజిస్టర్ పరిశీలించి సమయానికి రాని వారికి సాధారణ సెలవు (సిఎల్) వేయాలని సంబంధిత డాక్టర్ కు చెప్పడం జరిగింది. పి. హెచ్.సి లో మెడిసిన్ సరిగా సరిపడా ఉన్నాయా..లేదా అని అడిగి తెలుసుకున్నారు. కాలం అయిపోయిన మెడిసిన్ ను తీసేసి కొత్త మెడిసిన్ అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. అంబులెన్సు అందుబాటులో ఉందా అని అడిగి వాహనానికి డ్రైవర్ ఉన్నాడా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కేటీఆర్ పై ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ఫైర్



**-నీ స్థాయి మరిచి మాట్లాడుతున్నావ్ కేటీఆర్ ఖబర్దార్...**

**-కేటీఆర్ పై ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఆయిలయ్య మాటలతూటాలు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 08 / మన వార్త జిల్లా ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రంలో కేటీఆర్ మరో కొత్త డ్రామాకు తెరలేపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీ అయ్యా కేసీఆర్ కు బనకచర్ల అంశం పై చర్చకు అసెంబ్లీకి రావాలని సవాల్ విసిరారు. మీ అయ్య కేసీఆర్ కు సవాల్ విసిరితే నువొక బచ్చగాడివి నువ్వు ని స్థాయి మరచి రేవంత్ రెడ్డిని సోమాజిగూడా ప్రెస్ క్లబ్ కి రావాలని సవాల్ విసరడం ఏంటి అని ప్రశ్నించారు. బనకచర్ల ప్రాజెక్టు విషయంలో మీ నాయనా , మీ బావ అప్పనంగా ఆంధ్రకు నీళ్లు పంపించారన్నారు. బనక చర్ల పైన స్పీకర్ కు లేఖ రాసి అసెంబ్లీ లో చర్చకు సిద్ధం కావాలని సవాల్ విసిరితే నువ్వు మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రెస్ క్లబ్ కి రమ్మంటావా అని అడిగావు. మీ అయ్యా ఫాం హౌస్ కి పరిమితం కాగా నువు ఏమో సోమాజిగూడా ప్రెస్ క్లబ్ సవాల్ విసిరి చిల్లర మల్లరా మాటలు మాట్లాడుతున్నావు కేటీఆర్.ముఖ్యమంత్రి , మంత్రులు , ఎమ్మెల్యేలకు ప్రజలు ఇచ్చిన తీర్పు అసెంబ్లీలో మాట్లాడుదాం అంటే నువ్వు ప్రెస్ క్లబ్ కి వెళ్లి చిల్లరగా మాట్లాడుతున్నవాన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతులకు ఏమి చేసిందని అడుగుతున్నావ్ కేటీఆర్. 2009 లో కాంగ్రెస్ పార్టీ రైతుల కోసం వై ఎస్ ఆర్ రుణమాఫీ చేసారన్నారు. రైతులకు ఉచిత కరెంటు ఇచ్చింది. అత్యధిక ప్రాజెక్ట్ లను కట్టించింది. మీ అయ్యా కట్టినానని చెప్పుకుంటున్న కూలిపోయే కాళేశ్వరం ప్రాజెక్టుకు ఎస్ఆర్ఎస్పీ నుండి నీళ్ళు అందిచింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. నాగార్జున సాగర్ , శ్రీశైలం , జూరాల , నేట్టెంపాడు , దేవాదుల లాంటి అనేక ప్రాజెక్ట్ లను నిర్మాణం చేసిందన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రేడ్డి ప్రజాపాలన 18 నెలల్లో రైతుల కోసం , లక్ష కోట్లు ఖర్చు పెట్టిందన్నారు. మా ముఖ్యమంత్రి , మంత్రులు విదేశీ పర్యటన చేసి అనేక పెట్టుబడులను తీసుకుని వస్తున్నారన్నారు. కేసీఆర్ స్థాయి అంటే అమరవీరుల మీద ఏర్పడ్డ రాష్ట్రంలో అప్పనంగా పంద్ది కొక్కులాగా దోచుకొని తినటమా..అసెంబ్లీలో ప్రతిపక్ష హెూదాలో వ్యవహరించకుండా , ఫామ్ హౌస్ లో పడుకోవడం కేసీఆర్ స్థాయా అనే ప్రశ్నించారు.సోనియా ఇచ్చిన అభయ హస్తం ఆరు గ్యారెంటీలుతో పాటు , చెప్పకుండనే ఇస్తున్న అనేక పథకాలకు ప్రజాదరణ చూసి ఓర్వలేక కేటీఆర్ కొత్త డ్రామాలకు తెరలేపుతున్నారన్నారు. ఒక్క సంవత్సరంలో 22 వేలకోట్ల రూపాయలతో రైతులకు రుణమాఫీ చేసి , సన్నబియ్యం పండిస్తే 500 బోనస్ ఇచ్చాం , ధాన్యం కొన్న వారం రోజుల్లో రైతుల ఖాతాలో డబ్బులు జామ చేశామన్నారు.రాయలసీమకు పోయి రొయ్యల పులుసు తిని తెలంగాణను ఎండబెట్టి రాయలసీమకు నీళ్లు ఇవ్వడానికి ఒప్పుకుంది మీ అయ్యా కేసీఆర్ అన్నారు. మరోసారి మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన చిల్లర మల్లన్న మాటలు మాట్లాడితే తెలంగాణ ప్రజలు మిమ్మల్ని ఊరికించి కొడతారని హెచ్చరించారు.

# ఎంపీ రఘునందన్ రావు కలిసిన బిజెపి నాయకులు



**నిజాంపేట జూలై 8(మన వార్తా ప్రతినిధి నరేందర్)**

తెలంగాణ ఫైర్ బ్రాండ్ మెదక్ ఎంపీ శ్రీ మాధవనేని రఘునందన్ రావు, కు కాలుకు శాస్త్ర చికిత్స జరిగినందున మంగళవారం నిజాంపేట మండల బిజెపి నాయకులు మంగళవారం ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించి ఆయన యోగక్షేమాలు తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు సుభాష్, చంద్ర గౌడ్, వెలుముల సిద్ధ రాములు,పెట్రోల్ పంపు బాలరాజ్,బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు తీగల శ్రీనివాస్ గౌడ్, టెలికం బోర్డు మెంబర్ ఆకుల రమేష్,పట్టణ అధ్యక్షుడు అవినాష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు యూనిఫాం షూ పంపిణీ




**నిజాంపేట జూలై 8 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

నిజాంపేట మండల పరిధిలోని బచ్చురాజు పల్లి గ్రామంలోని ఎంపియుపి పిఎస్ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులకు గ్రామానికి చెందిన శ్రీనివాస్, ఆయన సొంత డబ్బులతో యూనిఫాం,షూస్, అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో విద్యాబుద్ధులు నేర్చుకున్న పాఠశాలకు తన వంతు సహాయ సహకారాలు అందించాలనే ఉద్దేశంతో విద్యార్థులకు యూనిఫాం, షూస్, అందించామన్నారు. విద్యార్థులు మంచి విద్యను పొందాలని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కల్వకుంట హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు మాధురి దేవి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణా గౌడ్,రాజు, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## నగరం లో ఆరోగ్య ఉప కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**నిజాంపేట జూలై 8 (మన వార్త ప్రతినిధి నరేందర్)** నిజాంపేట మండల పరిధిలోని నగరం గ్రామంలో మంగళవారం వర్షాకాలం నేపథ్యంలో చల్మెడ ఆరోగ్య ఉప కేంద్రం ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో గ్రామంలోని ప్రజలకు జ్వరము,బీపీ, షుగర్, మోకాళ్ల నొప్పులు తదితర వాటికి పరీక్షలు నిర్వహించి మందులను అందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మొహమ్మద్ ఆరీఫ్ హుస్సేన్,ఏఎన్ఎం నిర్మల, ఎంఎల్ హెచ్ పి సౌజన్య,ఆశ వర్కర్ స్వప్న,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## మొలంగూర్ లో ఘనంగా ఉర్సు వేడుకలు...



**శంకరపట్నం:జూలై08(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో మంగళవారం ఉర్సు వేడుకలు ఘనంగా జరిగాయి.ప్రతి సంవత్సరం మొహరం రెండు రోజుల తర్వాత నిర్వహించే ఉర్సు వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. గ్రామంలోని మలంగ్ షావలి దర్గా వద్ద కుల మతాల కతీతంగా మహిళలందరూ ప్రత్యేక పూజలు నిర్వహించారు.మొలంగూర్ ఖిల్లా మీద దీపం వెలిగించుట కొరకు ఖిల్లా పైకి జనం బారులు తీరారు.ఎస్సై శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజలు మహిళలు,మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## భూభారతి రెవిన్యూ దరఖాస్తుల పరిష్కారానికి క్షేత్ర స్థాయి పరిశీలిన



**-యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 08 / మన వార్త జిల్లా ప్రతినిధి** రెవెన్యూ సదస్సులో , భూభారతిలో వివిధ భూ సమస్యల పై వచ్చిన దరఖాస్తులను రెవెన్యూ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం రోజు యాదగిరిగుట్ట తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సదస్సులు , భూభారతి లో వచ్చిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి , రెవిన్యూ సదస్సులో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యం ఇచ్చి పెండింగ్ లేకుండా డిస్పోజ్ చేయాలన్నారు. భూ భారతి రెవిన్యూ సదస్సు లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి , సంబంధించిన అన్ని దరఖాస్తులను క్లియర్ చేయాలన్నారు. అన్ని మాడ్యుల్స్ లో దాఖలైన భూ భారతి దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా వెంటనే పరిష్కరించేందుకు చొరవ చూపాలి అన్నారు. భూ భారతి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులను మండల తహసీల్దార్ లాగిన్ లో ఉన్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ జరిపి అవసరమైన రికార్డులను కూడా క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. రెవిన్యూ పరంగా ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పై ఎంపీడీవో తో సమీక్షిస్తూ ఇళ్లు మంజూరి అయ్యి ఇంకా ఇళ్లు మొదలు పెట్టని వారితో మాట్లాడి వారి ఆర్థిక పరిస్థితుల గురించి తెలుసుకొని డబ్బులు లేకపోతే మహిళా సంఘాల ద్వారా లోన్ ఇప్పించి త్వరగా ఇళ్లు మొదలు పెట్టుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. పురోగతిలో ఉన్న ఇండ్ల నిర్మాణపు పనులు వేగవంతంగా లబ్ధిదారులు పూర్తి చేసేలా సంబంధిత అధికారులు కృషి చేయాలన్నారు. పేద వారికి ఇళ్లు కట్టిస్తే దానికి మించినది ఇంకొకటి ఉండదని తదను గుణంగా ఇళ్లు నిర్మాణ పనులు పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు చేపట్టేలా చూడాలన్నారు. ప్రతి సోమవారం బేస్మెంట్ లెవెల్ , పిల్లర్ లెవెల్ , స్లాబ్ లెవెల్ పూర్తి అయిన వారి ఖాతాలో డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. ఈనాటి సమావేశంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## దోమల నివారణ పరిసరాల పరిశుభ్రతతో దోమలను నివారించవచ్చు



**-మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్..**

**జమ్మికుంట, జులై 08( మన వార్త ప్రతినిధి):** నీరు నిల్వ ఉన్న దోమ తన అండాలను విడుదల చేసి దోమల పెరుగుదల చేస్తుందని, దానిని నివారించడానికి మున్సిపాలిటీ పరిధిలోని హరితనగర్ లో మంగళవారం మున్సిపల్ సిబ్బందితో కలిసి 100రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా ఆయిల్ బాల్స్ నీటిలో విడుదల చేయడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ రానున్న వర్ష కాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ఈ ఆయిల్ బాల్స్ దోమ గుడ్లను ఎదగకుండా పూర్తిగా నిర్మూలిస్తుందన్నారు. జూన్ 2నుండి ప్రారంభమైన 100రోజుల ప్రత్యేక కార్యక్రమంలో ప్రతి రోజు ఒక కార్యక్రమం చొప్పున మున్సిపాలిటీ మార్పు అభివృద్ధి వైపు అనే నినాదంతో ముందుకు అడుగులు వేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఓపెన్ ప్లాట్లలో చెత్త చెదరలతో ఉన్నందున వారికి పలుమార్లు నోటీసులు ఇచ్చామని, వారి ప్లాట్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పలుమార్లు తెలిపామన్నారు. అయిన పట్టించుకోని వారి ప్లాట్లను మున్సిపల్ పరంగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులలో మున్సిపల్ ఏఈ, టౌన్ ప్లానింగ్ అధికారులు తిరుగుతూ ఎక్కడైతే రోడ్లు, డ్రైన్ అవసరం ఉన్నాయో వాటి వివరాలు సేకరించారని, వాటిని డీఎంఏ దృష్టికి తీసుకెళ్లడం జరిగినట్లు ఆయన తెలిపారు. బహుశా ఇంకో 15-20 రోజులలో నిధులు మంజూరు కావొచ్చని, నిధులు మంజూరు కాగానే వార్డులలో అవసరమయ్యే పనులు త్వరితగతిన పూర్తి చేస్తామని కమిషనర్ మహమ్మద్ అయాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, శానిటరీ ఇనస్పెక్టర్ మహేష్, సదానందం, ప్రజా ప్రతినిధులు సాయిని రవి, శ్రీపతి నరేష్, పిట్టల రమేష్, మున్సిపల్ సిబ్బంది మున్సిపల్ జవాన్లు, పరిశుద్య కార్మికులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలపై తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల చే అవగాహన



**నిజాంపేట జూలై 8 (మన వార్త ప్రతినిధి నరేందర్)** నిజాంపేట మండల పరిధిలోని వెంకటాపూర్ (కె)గ్రామంలో మంగళవారం తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులచే ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలని గ్రామస్తులకు పాటల ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత గంజాయి డ్రగ్స్ కు బానిస కావద్దన్నారు. గ్రామంలో గ్రామస్తులందరూ పరిసరాల పరిశుభ్రత, పాటుపడాలన్నారు. బడిబాట కార్యక్రమంలో పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోకి పంపాలని ప్రయివేటు బడులకు పంపి అప్పుల పాలు కావద్దని ప్రభుత్వ సంక్షేమ పథకాలు వినియోగించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారులు టీమ్ కోఆర్డినేటర్ శివొల్ల. కృష్ణ,ఆస. రామారావు,బిట్ల ఎల్లయ్య,కమ్మరినర్సయ్య,సిద్ధులు,తుమ్మల,ఎల్లయ్య,సందుర్ల శేఖర్,టెక్మాల్. విజయలక్ష్మి,మాధవి,బండారు నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌కి వ్యతిరేకంగా రాస్తే ఆంధ్రా మీడియానా..ఎంపీ చామల ఫైర్



**-కేటీఆర్ చదువుకున్నది గుంటూరు విజ్ఞాన్ కాలేజ్.. స్నేహితులంతా ఆంధ్ర వాళ్లే...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 08 / మన వార్త జిల్లా ప్రతినిధి** కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉన్న కోపాన్ని పత్రికలు , టీవీ ఛానల్ మీద బీఆర్ఎస్ నేతలు చూపిస్తున్నారని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్ల కేసీఆర్ అధికారం గురించి ఇప్పుడు మీరు చేసుకున్నటువంటి చెడుప్రచారం గురించి ఏ ఛానల్ అయినా చెప్పక తప్పదు కదా అని ప్రశ్నించారు. ఆయా కథనాలు చెప్పినప్పుడు మీరు ఒక రాజకీయ పార్టీగా ఉండి మంచిని , చెడును రెండింటిని ఆస్వాదించడం నేర్చుకోవాలని సూచించారు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి. అది కాకుండా మీడియాపై దాడి చేయడమే కాకుండా ఇంకా దాడులు చేస్తామని మాట్లాడటం సరికాదని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. కేసీఆర్ మీరు ఫామ్‌హౌస్‌లో ఉండి మీ అల్లుడు , కొడుకు రెచ్చగొట్టి కార్యకర్తలతో మాట్లాడిస్తున్నారని విమర్శించారు. ఇవాళ (మంగళవారం) ఢిల్లీ వేదికగా చామల కిరణ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. దేశంలో తెలంగాణను ముందుంచే ప్రయత్నం చేస్తున్న సమయంలో బీఆర్ఎస్ నేతలు ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొడుతున్నారని ధ్వజమెత్తారు. ఇక్కడున్న వ్యాపారస్తులను , పత్రికల యాజమాన్యాలను బీఆర్ఎస్ నేతలు భయభ్రాంతులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ అంటే తెలంగాణ అని ప్రచారం చేసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శిస్తూ రెచ్చగొట్టి దాడులకు ప్రేరేపిస్తున్నారు..'బీఆర్ఎస్‌కి వ్యతిరేకంగా రాసే పత్రికలు , టీవీలపై దాడులకు ఉపక్రమించడం సరికాదు. ఉద్యమ సమయంలో మాదిరిగా తిరిగి సెంటిమెంట్‌ని రగిల్చే ప్రయత్నం చేస్తున్నారు. బావ , బామ్మర్ధులు బీఆర్ఎస్ కార్యకర్తలను రెచ్చగొట్టి దాడులకు ప్రేరేపిస్తున్నారు. వాళ్ల గురించి అనుకూలంగా రాసే పత్రికలు , టీవీ ఛానళ్లనే తెలంగాణకి సంబంధించినవని చెబుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ గురించి ఎవరూ నెగిటివ్‌గా మాట్లాడవద్దని , తాము చేసిన తప్పిదాలు రాయొద్దు , ఛానల్‌లో చూపించవద్దు అంటే ఎలా..? తెలంగాణలో బీఆర్ఎస్ గురించి ఎవరూ నెగిటివ్‌గా మాట్లాడినా , రాసినా ఆంధ్ర ఛానల్ అంటున్నారు. గతంలో దివంగత నేత నందమూరి తారక రామారావు దగ్గర బీఫామ్ కోసమే కేసీఆర్ తన కొడుకు పేరుని అబద్ధంగా చెప్పారు. ఆ తర్వాత నుంచి అజయ్ అన్న పేరుని తారక రామారావుగా మార్చుకున్నారు. కానీ మళ్లీ ఇప్పుడు ఆంధ్ర , తెలంగాణ రాష్ట్రాల మధ్య వ్యత్యాసం తీసుకువచ్చి అందరూ సుఖంగా ఉన్న హైదరాబాద్ నగరంలో ప్రజలను రెచ్చగొడుతున్నారు. కేటీఆర్ స్నేహితులంతా ఆంధ్ర వాసులే , ఆయన తిరిగిన ఫిలిమ్ ఇండస్ట్రీకి సంబంధించిన మిత్రులందరూ ఆంధ్ర వాళ్లే. కేటీ రామారావు చదువుకున్నది గుంటూరు విజ్ఞాన్ కాలేజ్‌లో..ఆ కాలేజ్‌లో చదివి జ్ఞానం లేని మాటలు కేటీఆర్ మాట్లాడుతున్నారు. తెలంగాణ ప్రజలని మభ్యపెట్టి కేసీఆర్ అధికారంలోకి వచ్చారు. మా ప్రభుత్వంలో హైదరాబాద్‌ని గ్లోబల్ సిటీగా చేయాలనుకుంటున్నాం. ఒక మంచి రైసింగ్ తెలంగాణ స్లోగన్‌తో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతుందని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనకై పోలీసులకు సహకరించండి తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్



**తూప్రాన్ జులై 7 (మన వార్తా ప్రతినిధి, పి. ఆంజనేయులు గౌడ్)** తూప్రాన్ పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో మాదకద్రవ్యాల నిర్మూలనకై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులతో పాటు నిరుద్యోగ యువకులు గంజాయి, డ్రగ్స్ కు అలవాటు పడి విలువైన జీవితాలను చిన్నాభిన్నం చేసుకోవడమే కాకుండా సమాజంలో వారి కుటుంబాలకు విలువ లేకుండా చేస్తున్నారని డి.ఎస్.పి నరేందర్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. అందరం కలిసికట్టుగా పనిచేస్తేనే సమాజం నుండి ఈ మహమ్మారిని సమూలంగా రూపుమాపడం సాధ్యమవుతుందన్నారు. పిల్లల కదలికలను తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు గ్రహించినప్పుడే వాళు అనుసరిస్తున్న విధానాలు తెలుసుకోవడానికి మార్గం సుగమం అవుతుందన్నారు. చెడు అలవాట్లకు, వ్యసనాలకు బానిసైన యువకుల వివరాలను పోలీస్ శాఖకు తెలియపరిస్తే వారిలో మార్పు తెచ్చేందుకు తమ వంతు కృషి చేస్తామని డిఎస్పి తెలిపారు. సమసమాజ నిర్మాణానికి యువకుల శక్తి దేశానికి చాలా అవసరం ఉందని అలాంటి యువత చెడు వ్యసనాలకు బానిసలై అటు దేశానికి ఇటు తల్లిదండ్రులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారన్నారు. తూప్రాన్ డివిజన్ పరిధిలోని అన్ని గ్రామాలలో ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల నాయకులు, మేధావులు కలిసికట్టుగా ముందుకొచ్చి ఈ మహమ్మారిని సమాజం నుండి తరిమేసేందుకు పోలీస్ శాఖకు సహకరించాలని డిఎస్పి నరేందర్ గౌడ్ మంగళవారం తన కార్యాలయంలో విజ్ఞప్తి చేశారు.

## జనం గుండెల్లో చిరస్థాయి గానిలిచినమహానాయకుడు డాక్టర్.వైస్.రాజశేఖరరెడ్డి

## తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి



**జులై 8.మన వార్తా ప్రతినిధి**

రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండల కేంద్రంలోనీ బస్టాండ్ ఆవరణలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం నాయకుల సమక్షంలో కేకును కోసి సంబరాలు చేసుకున్నారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయ వర్గాలకతీతంగా ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకం అందించి జనం గుండెల్లో మహా నేతగా,చిరస్థాయిగా ఒక దేవుడిగా,పేద ప్రజల పెన్నిధిగా నిలిచిపోయినమహానుభావుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని పేర్కొన్నారు.డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతిని పురస్కరించుకొని తలకొండపల్లి మండలంలోని బస్టాండ్ దగ్గర రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.తదనంతరం కేక్ కట్ చేసి ఆనందోత్సాహల మధ్య స్వీట్లు పంచారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి పరిపాలించిన కాలం స్వర్ణ యుగముగానిలిచిపోయిందని,వారు ప్రవేశపెట్టిన పథకాలు దేశ చరిత్రలో అంతకుముందు ఎవరు ప్రారంభించలేదని,108 104,ఆరోగ్యశ్రీ,పేద విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్,రైతులకు ఉచిత విద్యుత్తు రూపాయికి కిలో బియ్యం,ఇందిరమ్మ ఇండ్ల పథకం,జల యజ్ఞం కార్యక్రమంలో 86 ప్రాజెక్టుల నిర్మాణం లాంటి సంక్షేమ పథకాలు ఈ దేశానికి స్ఫూర్తిగానిలిచిపోయాయని,ఆ పథకాలను దేశమంతటా కాంగ్రెస్ ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా కొనసాగించడం జరిగిందని డోకూరి ప్రభాకర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# రైతులకు సరిపడా ఎరువులు అందించాలి..



**-రైతు సంఘం మండల అధ్యక్షులు కాగిత లింగారెడ్డి..**

**జమ్మికుంట, జులై 08( మన వార్త ప్రతినిధి):**

ఈ సీజన్లో రైతులకు సరిపోయే యూరియా డి ఏ పి ఎరువులు అందుబాటులో సరిపోయినంత ఉంచాలని తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షులు కాయిత లింగారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం విలేకరులతో లింగారెడ్డి మాట్లాడుతూ ఫర్టిలైజర్ షాపు యజమానులు కృత్రిమ కొరత సృష్టిస్తూ బ్లాక్ మార్కెట్లో ఎరువులు అమ్ముతున్నారని మండిపడ్డారు. ఎమ్మార్పీ ధర కంటే అదనంగా ఎరువులు అమ్ముతున్నప్పటికీ వ్యవసాయ శాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని జిల్లా అధికారులు స్పందించి విచారణ చేయాలన్నారు. యూరియా అడిగిన రైతులకు లింకు పెట్టి రైతుకు అవసరంలేని కాంప్లెక్సు పెస్టిసైడ్స్ అడ్డగడుతున్నారన్నారు. డిస్ట్రిబ్యూటర్లే ఎక్కువ ధరకు తమకు దిగుమతి చేస్తున్నారని డీలర్లు చెబుతుండడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉంచాలని లేనియెడల తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారి కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు. ఈ సమావేశంలో ఐలోని సాంబశివరెడ్డి,ఒల్లాల ప్రభాకర్, చింత కొండల్, మంగ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉజ్జయిని మహంకాళి ఆలయ కమిటీ అధ్యక్షునిగా శ్రీనివాస్



**చేగుంట జూలై 8 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

చేగుంట మండల కేంద్రంలోని శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి దేవాలయ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, గ్రామస్తులు మరియు వివిధ కుల సంఘాల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షునిగా ఉసికే శ్రీనివాస్, ముఖ్య సలహాదారులుగా మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా కరణం గణేష్ రవికుమార్, ఉదయ భాస్కర్, ఆయిత పరంజ్యోతి, ప్రధాన కార్యదర్శిగా చిట్టబోయిన వెంకటేశం, సహాయ కార్యదర్శులుగా సన్నుకు స్వామి దుంపల రాజు కోశాధికారిగా గడ్డమీది బాలేష్ సన్రూపు సతీష్, కార్యవర్గ సభ్యులుగా రఘుపతి, గొల్ల సత్యనారాయణ, సంద్రుగు రవి, సంద్రుగు శ్రీనివాస్, లక్ష్మణ్ పవన్ సిద్ధిరాములు చిన్న నరసింహులు లింగం భూపాల్ రవి శివకుమార్, కూన సంతోష్, సురేష్, స్వామి, అన్నం రవి మేర శ్రీనివాస్, మేకల స్వామి ఇళ్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడని ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు ఉసికే శ్రీనివాస్ మాట్లాడుతూ కార్యవర్గ సభ్యులతో సహకారంతో దేవాలయాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానని, దేవాలయ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని, దేవాలయానికి సంబంధించిన ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని దాతల సహకారంతో దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఆయన తెలిపారు.

# విద్యుత్ అంతరాయంతో నిలిచిపోయిన బ్యాంక్ సేవలు



**చిన్న శంకరంపేట జులై 8 (మన వార్తా ప్రతినిధి నరేందర్)**

విద్యుత్ సరఫరాలో అంతరాయం జరగడంతో యూనియన్ బ్యాంకు సేవలు నిలిచిపోయిన సంఘటన చిన్న శంకరంపేట మండలం మదూరు గ్రామంలో చోటుచేసుకుంది, దీంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కున్నారు, బ్యాంకులో డబ్బులు డ్రా చేసుకుందాం అని వచ్చిన రైతులకు బ్యాంక్ సిబ్బంది విద్యుత్ లేదని చెప్పడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ బ్యాంకు ముందు నిరసన వ్యక్తం చేశారు యూనియన్ బ్యాంకుల రైతు భరోసా, బ్యాంకు రుణాలు విత్ డ్రా చేసుకోవడానికి వచ్చిన రైతులకు విద్యుత్ సరఫరా లేదని బ్యాంక్ అధికారులు రైతులకు చెప్తూ వెనక్కు పంపుతున్నారు గ్రామంలో బ్యాంకుకు వచ్చే విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ తరచు సరఫరాను నిలిపివేస్తున్నంతో బ్యాంకు సేవలకు వివాహం కలుగుతుందని బ్యాంక్ సిబ్బంది చెప్తున్నారు, ఆగ్రహించిన రైతులు బ్యాంకు ముందు ఆందోళనకు దిగారు ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి వెంటనే యూనియన్ బ్యాంకు ఆటంకం లేకుండా విద్యుత్ సరఫరాను చేసేందుకు చర్యలు చేపట్టాలని రైతులు కోరారు.

# వెంచర్ల అభివృద్ధి పేరిట గీత కార్మికుల పొట్ట కొట్టొద్దు



**-మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్..**

**తెలంగాణస్టేట్ బ్యూరో భాస్కర్ చారి, జులై 8, మనవార్త.**

వెంచర్ల అభివృద్ధి పేరిట తాటి చెట్లను కూల్చివేసి గీత కార్మికుల పొట్ట కొట్టొద్దని మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. పోచారం మున్సిపాలిటీ కొర్రెముల రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 311, 312, 313, 324,326 పి,327 పి లో దాదాపు 12 ఎకరాల్లో హెచ్ఎండిఎ లేఔట్ చేస్తున్న నిర్వహకులు కొర్రెముల గీత కార్మిక సంఘానికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా 85 తాటి చెట్లను తొలగించినందుకు గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరవధిక నిరాహార దీక్షలు చేపట్టారు. మంగళవారం దీక్షా శిబిరానికి మద్దతుగా మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ హాజరై మాట్లాడుతూ ఎక్సైజ్ శాఖ నుంచి అనుమతి తో పాటు జిల్లా కలెక్టర్ నుంచి ఎన్ఏసి తీసుకున్నప్పటికీ గీత కార్మిక సంఘం తీర్మానం తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. తాటి చెట్లను తొలగించేందుకు ఒక్కో చెట్టుకు దాదాపు రూ. 897 వందల చొప్పున 85 చెట్లకు సుమారు రూ. 80 వేలు సంఘానికి చెల్లించడం సరైన పద్ధతి కాదన్నారు. తాతలనాటి నుండి 85 తాటి చెట్లను నమ్ముకొని 300 పైగా కుటుంబాలు జీవనం పొందుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్,పల్లె బాబురావు గౌడ్, దేశం బాలరాజ్ గౌడ్, కుర్ర విగ్నేశ్వర్ గౌడ్,అనిల్ గౌడ్,కట్ట దర్శనగౌడ్,భాస్కర్ గౌడ్,నగేష్ గౌడ్,వెంకట్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ సీఎంతో పోలికా అభివృద్ధిపై చర్చకు రా అంటూ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సవాల్



**పెబ్బేరు.జూలై08 (మన వార్త ప్రతినిధి)**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గడచిన 18 నెలల కాలంలో జాబ్ క్యాలెండర్ ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా 60వేల ఉద్యోగాలిచ్చాం.లక్ష ప్రైవేటు ఉద్యోగాలిచ్చాం. ప్రెస్లో మాట్లాడే కేటీఆర్ ఎల్బీ స్టేడియానికి వస్తే 60వేల ఉద్యోగులను లెక్కపెట్టి చూపిస్తామంటే అక్కడకు రాడు, అసెంబ్లీకి రమ్మంటే అక్కడకూ రాడంట,కొడంగల్ వస్త,గజ్వేల్ వస్తా,సిరిసిల్ల కోస్తా అంటూ బీరాలు పోతున్నారంటూ వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి విమర్శించారు.మంగళవారం వనపర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి,షాది ముబారక్, సిఎం సహాయనిది లబ్ధిదారులకు ఆయన చెక్కులను పంపిణీ చేశారు.11295500 కోట్ల రూపాయల విలువగల 517 సిఎంఆర్ఎఫ్ చెక్కులను,20423664 కోట్ల రూపాయల విలువ గల 204 కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.కేటీఆర్ ఏమి పుడంగి కాదు.ఆయన సిరిసిల్ల ఎమ్మెల్యే, నేను వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డిని. వనపర్తి నుంచి సవాల్ చేస్తున్నాం.మాతో చర్చకు రా. 60వేల పుస్తకాలు చదివిన మీ అబ్బను తీసుకుని అసెంబ్లీకి రా. అక్కడ చర్చిద్దాం.మీకు సీఎం రేవంత్ రెడ్డికి పోలికా ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలి.అదేవిధంగా గడచిన 18 నెలల్లో కాలంలో వనపర్తిలో రూ.10.33కోట్ల విలువ చేసే 4776 సీఎంఆర్ఎఫ్ చెక్కులిచ్చాం.10 విడతలుగా రూ.39కోట్ల విలువ చేసే కల్యాణలక్ష్మి, షాదీముబారక్ కింద 3863 చెక్కులిచ్చాం.అనారోగ్యంతో బాధపడుతూ పెద్దమొత్తంలో ఖర్చు భరించలేని పేదలు 230 మందికి నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందేందుకు రూ. 4కోట్ల విలువ గల ఎల్ఓసీలు ఇచ్చాం.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మన జిల్లాతో ఉన్న అనుబంధం కారణంగా ఇవన్నీ చేసుకుంటున్నాం.ఇంకా అభివృద్ధి విషయంలో వెనుకడుగు వేసే ప్రసక్తే లేదు.ఈ మధ్యకాలంలో జనం వాతవెడితే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో ఓడిపోయి ఇంట్ల పడుకున్న వారు ఏదేదో మాట్లాడుతున్నారు.అప్పుల పాలు చేసిన రాష్ట్రాన్ని చక్కదిద్దుకుంటూనే ఒక్కొక్కటిగా హామీలను నెరవేస్తూ వస్తున్నాం.ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతుబంధు, రైతు భరోసా, రైతు రుణమాఫీ,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఉచిత కరెంటు, రాయితీపైన పనిముట్లు, రేషన్ బియ్యం,రేషన్ కార్డుల పంపిణీ మహిళలకు ఉచిత బస్సు,విద్యార్థులకు ఇంటిగ్రేటెడ్ విద్య, వసతి గృహాల్లో ఉండే విద్యార్థులకు 40 శాతం మిస్ చార్జీల పెంపు, లాంటి అనేక పథకాలు నేడు నిరుపేదలకు అందుతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, వనపర్తి పట్టణ మున్సిపల్ మాజీ చైర్మన్లు వైస్ చైర్మన్లు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సేవ చేయడంలో సరిలేరునీకెవ్వరుఅనిపించుకుంటున్నసుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**జులై 8 మన వార్త ప్రతినిధి**

కల్వకుర్తి పట్టణంలో ఐక్యత ఫౌండేషన్ నుండి ఎన్నో సేవలు చేస్తూ కాంగ్రెస్ పార్టీని తారస్థాయికి తీసుకెళ్లిన టాస్క్ సి.ఓ.ఓ. సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి.,30 మంది పేషెంట్లు కంటి శుక్లాల సర్జరీకి ఎంపిక చేయడం జరిగింది.కల్వకుర్తి సికేఆర్ ఫంక్షన్ హాల్ నందుఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి.ఓ.ఓ.సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో శంకర నేత్రాలయ వారిచే ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్యశిభిరంసేవలునాల్గురోజులుగావిజయవంతంగాకొనసాగుతున్నాయి.ఈరోజు శిబిరాన్ని సందర్శించిన సుంకిరెడ్డి మాట్లాడుతూమనిషి శరీరంలో కళ్ళు చాలా ముఖ్యమైన అంశం అని, వాటిని నిర్లక్ష్యం చేయొద్దని,ఎలాంటి కంటి సమస్య ఉన్న పరిష్కారం చూపెదిశగా కంటి వైద్యశిభిరంసేవలుకొనసాగుతున్నాయని,గత నాలుగు రోజుల నుండి దాదాపు3000మందికిపైగాకంటిశిబిరాన్నిసందర్శిచారని,2200మందికికంటిపరీక్షలునిర్వహించడంజరిగిందని,వీరిలో 120 మందికి పైగా పేషెంట్లను కంటి శుక్లాల ఆపరేషన్లు ఎంపిక చేయడం జరిగిందని,వీరితో పాటు దాదాపు 1300 మందికిపైగా ఉచితంగాకంటి అద్దాలుపంపిణీచేయడంజరిగిందని,ఆదివారం వరకు కొనసాగనున్న ఉచిత కంటి శిభిరం సేవలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలోఐక్యత ఫౌండేషన్ సభ్యులు నరేందర్ గౌడ్,యూసఫ్ బాబా,గణేష్, యాదయ్య,రమేష్ నాయక్,శేఖర్,రాఘవేందర్,శ్రీపతి,శ్రీను,నాగిళ్ల శివ,కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్ఫార్మర్ ధ్వంసం ఆయిల్, కాయిల్స్ చోరీ



**చిన్న శంకరంపేట జూలై 8 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

ట్రాన్స్ఫార్మర్ ధ్వంసం చేసి వాటిలో నుండి కాయలతో ఆయిల్ చోరీ జరిగిన సంఘటన చిన్న శంకరంపేట మండలంలో చోటుచేసుకుంది మండలంలోని చందాపూర్ లో 25 కెవి ట్రాన్స్ఫార్మర్ను గుర్తుతెలియని దుండగులు పగలగొట్టి వాటిలో నుండి కాపర్ వైర్, ఆయిల్, ఎత్తుకెళ్లారు, పవర్ సప్లై ఉండగా ట్రాన్స్ఫార్మర్ పగలగొట్టి చోరీకి పాల్పడ్డారని రైతులు పేర్కొన్నారు, దొంగలను పట్టుకొని ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని రైతుల కోరారు, విషయం తెలుసుకున్న ఏఎస్ఐ తార సింగ్ సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించి విచారణ చేపట్టారు, ట్రాన్స్ఫార్మర్ లో నుండి కాపర్ వైర్ ఆయిల్ దొంగిలించినట్టు గుర్తించి క్లూస్ టీం ఆధారంగా వివరాలను సేకరించి త్వరలోనే దొంగలను పట్టుకుంటామని ఏఎస్ఐ తెలిపారు, వర్షాలు పడి రైతులు వ్యవసాయ పనులలో నిమగ్నమయ్యారు ఈ సమయంలో విద్యుత్ లేకపోతే చాలా ఇబ్బందులు ఎదుర్కొంటామని రైతులు తెలిపారు.

# ఈ నెల10 వ తేదీన స్తంభం పల్లి జరిగే గురు పౌర్ణమి ఆహ్వాన

# పత్రికను అందజేసిన గురూజీ డాక్టర్ శ్రీ దేవదాస్ స్వామి



**బోయినపల్లి మండలం జూలై 08( మన వార్త ప్రతినిధి )**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం స్తంభం పల్లిలో జరిగే గురు పౌర్ణమి మరియు 12వ వార్షికోత్సవం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా భావించి ఈ సాయినాధుని కృపకు రాష్ట్ర ప్రజలు భక్తులు భక్తాగ్రేసర్లు చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలు అందరూ గురు పౌర్ణమి రోజున హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని గురూజీ డాక్టర్ శ్రీ శ్రీ శ్రీ దేవదాస్ స్వామి తెలియజేశారు. గురూజీ డాక్టర్ దేవదాస్ స్వామి మాట్లాడుతూ స్తంభం పల్లి సాయి బాబా ఆలయం నిర్మాణం జరుగుతున్న సందర్భంగా భక్తులు తమకు తోచిన విధంగా ధనం రూపముగా గాని లేదా వస్తు రూపంలో గాని ఇచ్చినట్లయితే వారి పేర్లను మరియు గోత్రనామాలను బోర్డుపై రాయడం జరుగుతుందని తెలియజేశారు. ప్రతి గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలియజేశారు.